
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 13, ఫిబ్రవరి 2025 16 పేజీలు



2వ పేజీలో...

## కేజీబీవీ విద్యార్థినులు పదికి పది జిపిఏ సాధించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్( నల్గొండ) ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 12

నల్గొండ జిల్లా, కనగల్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో ముఖాముఖి మాట్లాడడమే కాకుండా, వారితో కలిసి భోజనం చేశారు. వారితో సెల్ఫీ దిగిన

# జాతరకు ముస్తాబవుతున్న.. పెద్దగట్టు


**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** శ్రీ లింగమంతుల స్వామి జాతరకు పెద్దగట్టు ముస్తాబు అవుతుంది. పనులు చకచకా సాగుతున్నాయి. పురపాలక శాఖ ఆధ్వర్యంలో పనులు వేగవంతమయ్యాయి. ఈనెల 16 నుంచి సూర్యాపేట జిల్లా దురాజ్పల్లిలోని పెద్దగట్టు జాతర 20వ తేదీ వరకు జరగనుంది. తెలంగాణలోనే అతిపెద్ద రెండవ జాతరగా పెద్దగట్టు జాతరగా పేరుగాంచింది. దాదాపు 25 నుండి 30 లక్షల మంది వరకు భక్తులు వివిధ ప్రాంతాలతోపాటు చుట్టుపక్కల రాష్ట్రాల నుండి స్వామి దర్శనం కోసం పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కలు తీర్చుకుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతర జరుగుతుంది. వారం పది రోజులుగా పనులు పురపాలక శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. మరో మూడు రోజుల్లో జాతర ప్రారంభం కానుంది. ఇప్పటికే దిష్టి పూజ కార్యక్రమం ముగిసింది. ఆ తర్వాత ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

- కొనసాగుతున్న పనులు
- నిరంతర అధికారుల పర్యవేక్షణ
- రూ. 5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- పురపాలక శాఖ ఆధ్వర్యంలో సాగుతున్న పనులు
- 2వేల మందితో పోలీసు బందోబస్తు
- 68 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ఈనెల 16 ఉదయం నుండి జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- ఈనెల 16 నుండి 20 వరకు జాతర





2 లో..



### నాగార్జునసాగర్ జలాశయంలో..

# తగ్గుతున్న నీటిమట్టం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 12

నాగార్జునసాగర్ జలాశయంలో నీటిమట్టం రోజురోజుకు తగ్గిపోతుంది. ఈ విధంగా తగ్గుతుంది అంటే ఈసారి వేసవి కాలంలో

2 లో..






# స్థానిక ఎన్నికలు.. మరింత ఆలస్యం..!

**భువనగిరి, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనను మరోమారు రీ సర్వే జరిపేందుకు కసరత్తులు చేయాలంటూ ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు సమాచారం. ఈ నెల 16 నుంచి 28 వరకు కులగణనను పాల్గొని కుటుంబాలను గుర్తించి వారి సమగ్ర వివరాలను సేకరించాలని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు వెళ్ళాయి.

- కులగణనకు రీ సర్వే
- డైలమాలో పడిన అధికార యంత్రాంగం
- ఆశావాహుల్లో నీళ్ళు చల్లిన ప్రభుత్వ నిర్ణయం




2 లో..

# జాతరకు ముస్తాబవుతున్న పెద్దగట్టు

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్, ఎస్పీ, పురపాలక శాఖ అధికారులు, కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పనులు పూర్తి చేసే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో సౌకర్యాలను కల్పించేందుకు మరి దగ్గరుండి చర్యలు తీసుకుంటున్నారు. కలెక్టర్ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఏర్పాటు పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. పోలీస్ శాఖ అధికారులు కూడా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, చతిస్గడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా భక్తులు మొక్కలు తీర్చుకునేందుకు పెద్దగట్టు జాతరకు తరలివస్తారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలవకుండా రహదారుల విస్తరణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయాలు, రహదారుల మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, పెద్ద భారీ గేట్లు, మంచినీటి ట్యాంకుల నిర్మాణం, కోనేరులో స్నానం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి రంగులు వేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను అమరుస్తున్నారు. కాంతులంతో ఆలయం మెరిసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీంతో పనులు వేగవంతం చేశారు. అంతేకాకుండా సూర్యాపేట పురపాలక శాఖ ఆధ్వర్యంలో రూ. 167.30 లక్షలతో పనులు జరుగుతున్నాయి. పురపాలక శాఖ అధికారులు పెద్దగట్టు జాతర నిర్వహణ విషయంలో ప్రత్యేక దృష్టి సారించారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆలయం వద్ద చలువ పందిళ్లు ఏర్పాట్లు చేస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న మొబైల్ టాయిలెట్లను మరమ్మతులు జరిపించి వినియోగంలోకి తెస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న నీటి కుళాయిలు మిషన్ భగీరథ ట్యాంకులకు నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. పెద్దగట్టు జాతరకు 200 సంవత్సరాల చరిత్ర ఉంది. రాష్ట్రంలో సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం లింగమంతుల జాతర రెండవ అతి పెద్దదిగా గుర్తింపు పొందింది. లింగమంతుల స్వామి యాదవుల ఆరాధ్య దైవం. ఒకరోజు ముందే భక్తులు పెద్దగట్టుకు చేరుకుంటారు. లింగమంతుడు శాకాహారి కావడంతో ఆయనకు నైవేద్యం సమర్పిస్తారు. మిగిలిన దేవతలకు జంతు బలి ఇచ్చి మొక్కలు తీర్చుకుంటారు. రాష్ట్ర కూట వంశానికి చెందిన ధృవుడు అనే రాజు తన పేరిట ఇక్కడ గ్రామాన్ని నిర్మించుకున్నాడని ఆయన పేరున దురాజ్ పల్లి గ్రామంగా పేరు వచ్చినట్లు ఎంతో మంది చెప్తుంటారు. కాగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారము పెద్దగట్టు జాతర పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. 2000 మందితో పోలీసు బందువస్తు ఏర్పాటు చేస్తున్నట్లు 68 సీసీ కెమెరాలతో నిరంతరనిగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. దొంగతనాల నివారణకు స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశామని మహిళల రక్షణకు షీ టీమ్స్ మహిళా సిబ్బందిని నియమించామన్నారు. జాతర ప్రాంగణంలో బెట్టింగులు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈనెల 16 నుండి తెల్లవారుజామున జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు కొనసాగుతుందన్నారు. రూట్ మ్యాప్ ఏర్పాటు చేసి వాహనాల మళ్లింపు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జాతర నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. జాతరకు వచ్చి వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలగకుండా భారీ పార్కింగ్ ప్రదేశాలను, మార్గాలను, బారికేడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16న పెద్దగట్టు జాతర ప్రారంభం కానున్నందున జాతీయ రహదారి 65 పై వాహనాలు మళ్ళిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే వాహనాలను మార్కెట్ పల్లి వద్ద నల్లగొండ మీదుగా మిర్యాలగూడ హుజూర్నగర్ కోదాడ వైపు మళ్ళిస్తున్నట్లు అదేవిధంగా విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద హుజూర్నగర్ నల్గొండ మీదుగా మళ్లించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు దైవదర్శనము కలిగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. 68 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసి 24 గంటలు నిగ ఉంచనున్నారు. అనుమానితులను కొత్త వ్యక్తులను గుర్తించేందుకు దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. షీ టీమ్స్ సాధారణ భక్తుల్లాగా ప్రజల్లో కలిసిపోయి తిరుగుతూ మహిళల పట్ల అసభ్యకరంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ పోలీస్ హెల్ప్ లైన్ సెంటర్లను లేదా అందుబాటులో ఉన్న పోలీసులను అత్యవసర సేవల సమయంలో సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు.

ఎవరైనా తప్పిపోతే కంట్రోల్ రూమ్ ద్వారా సహాయం పొందేలా ఏర్పాట్లు గుట్ట పక్కనే చెరువు ఉండడంతో ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా భారీకేడు లు ఏర్పాటు చేశారు. ఒకవైపు జిల్లా అధికార యంత్రాంగం మరోవైపు పోలీస్ శాఖ పెద్దగట్టు జాతర ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఎస్పీతోపాటు భద్రత ఏర్పాట్ల పరిశీలనలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, శ్రీను, రఘువీర్, వీర రాఘవులు, మహేశ్వర్ సాయిరాం శ్రీకాంత్ బాలు నాయక్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ విద్యార్థినులు పదికి పది జిపిఏ సాధించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం మాట్లాడుతూ పదవ తరగతిలో ఎక్కువ జిపిఏ మార్కులు ప్రత్యేకించి 1010 జిపిఏ సాధించిన వారిని విజయవాడ, చెన్నై లాంటి పట్టణాలకు విమానంలో తీసుకువెళ్తానని వారిని ప్రోత్సహించడమే కాకుండా వారికి రాతపూర్వకంగా రాసి ఇచ్చారు. అందువల్ల తరగతిలోని విద్యార్థినులందరూ 10 కి 10 జిపిఏ వచ్చే విధంగా బాగా చదవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. భవిష్యత్తులో మంచి కళాశాలలో ర్యాంకులు రావాలంటే ఎన్ సి ఈఆర్టీ పుస్తకాలు చదవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా 8, 9, 10 తరగతి విద్యార్తినిలు ఇప్పటినుండే ఎన్సీ ఈఆర్టీ పుస్తకాలను ప్రాక్టీస్ చేయాలన్నారు. అవసరమైతే 9, 10 తరగతుల పుస్తకాలను తక్షణమే పాఠశాలకు పంపించడం జరుగుతుందని ఆమె తెలిపారు. చదువువల్లనే అన్ని సాధించడం జరుగుతుందని, అందువల్ల చదువు పైన ఎక్కువ దృష్టి సారించి జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలని ఆమె సూచించారు.

# స్థానిక సంస్థలు మరింత ఆలస్యం..!

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా... గత 15 రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శరవేగంతో ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలు నిర్వహించే స్టేజ్ 1,స్టేజ్ 2 అధికారులతో పాటు ఇతర సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించిన సామాగ్రిని సైతం కొనుగోలు చేశారు. ఒకవైపు పంచాయతీ ఎన్నికలు, మరోవైపు ప్రాదేశిక ఎన్నికలను పూర్తి చేసేందుకు అటు జిల్లా పంచాయతీ, ఇటు జడ్పీ ఉన్నతాధికారులు అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయడంతో పాటు గ్రామాల వారీగా ఓటర్ల లిస్టును ప్రదర్శన ప్రదర్శించారు. ఎంపీటీసీల వారీగా ఓటర్లను ప్రదర్శించి అభ్యర్థనలను స్వీకరించే కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులు పూర్తి చేశారు. రిజర్వేషన్ ప్రక్రియ కోసమే ఎదురుచూస్తున్న అధికార యంత్రాంగానికి పిడుగుపాటులా ప్రభుత్వ నిర్ణయం విస్మయానికి గురిచేసింది. మరో రెండు, మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తుందని భావించిన ఆశావాహుల ఆశలపై ప్రభుత్వ నిర్ణయంతో నీళ్ళ చల్లనట్లు అయ్యింది. ఈ నెల 28 వరకు కులగణనపై రీ సర్వే చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో మరో రెండు మాసాల పాటు ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్‌లను చట్టసభల్లో బిల్లు రూపొందించి ఎన్నికలకు వెళ్ళాలని బీసీ సంఘాలు ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేసిన తరుణంలో ప్రభుత్వం ఎన్నికలను మరింత ఆలస్యం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్చి మొదటి వారంలో అసెంబ్లీ నిర్వహించి చట్టబద్ధత కల్పించడంతో పాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేసి తీరుతామని, ప్రభుత్వ వర్గాల నుంచి ప్రకటనలు వెలువడుతుండడంతో ఇప్పట్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వాతావరణం కనిపించడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గల సూర్యాపేట జిల్లాలో 23 మండల పరిషత్, 23 జడ్పీటీసీ స్థానాలకు, 235 ఎంపీటీసీ స్థానాలకు, 486 గ్రామపంచాయతీలకు, యాదాద్రి జిల్లాలోని 17 మండలాల్లో మండల పరిషత్, జడ్పీటీసీ స్థానాలకు 178 ఎంపీటీసీ స్థానాలకు, 428 గ్రామపంచాయతీలకు, నల్గొండ జిల్లాలో 33 మండలాల్లో మండల పరిషత్, జడ్పీటీసీ స్థానాలకు, 353 ఎంపీటీసీ స్థానాలకు, 868 గ్రామపంచాయతీల చొప్పున ఎన్నికలను నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లాల పరిధిలోని అధికార యంత్రాంగం ఏర్పాట్లను ఇటీవల పూర్తి చేశారు. ఒకవైపు కులగణన, మరోవైపు రిజర్వేషన్‌ల ప్రకటనపై ప్రభుత్వం కొంత సందిగ్గత వ్యక్తం చేయడంతో అధికార యంత్రాంగంలో సందిగ్ధత నెలకొంది.

# ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న ఎండి.బాబా అనారోగ్యంతో బాదపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బంగారిగడ్డకు చెందిన రాయల్ యూత్ సహకారంతో సమకూర్చిన రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని రాయల్ యూత్ సభ్యులు, మాజీ 20వ వార్డు కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్ చేతుల మీదుగా బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సైకిల్ పంచార్ కొట్టు నిర్వహిస్తు జీవనం సాగించే బాబా అనారోగ్యంకు గురి కావడం, కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో తామున్నామంటూ రాయల్ యూత్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. ఈ మేరకు సమకూర్చిన తక్షణ సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ అధ్యక్షులు ఎండి.యాసిన్, చోటేబాబా, షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఎండి.అబ్దుల్లా, ఎజాజ్‌పాషా, ఇమ్రాన్, ఫర్దీన్, ఇస్మాయిల్ తదితరులున్నారు.

# నాగార్జునసాగర్ జలాశయంలో తగ్గుతున్న నీటిమట్టం

(మొదటి పేజీ తరువాయి..)

మరింత నీటిమట్టం తగ్గే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ నీటిమట్టం మంగళవారం నాటికి పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను 542.90 అడుగులుగాఉంది. 312.0450 టీఎంసీలకు గాను 194.4225 టీఎంసీల నీటిని కలిగి ఉంది. కుడి కాలువకు 9833 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8827 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా15,770 క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా2200 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 280 క్యూసెక్కులు. మొత్తం నీటి



విడుదల 36,890 క్యూసెక్కులుగా ఉన్నది.

# పొదుపు రుణ అవకాశాలను వినియోగించుకోవాలి


**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**

ప్రజలు లోన్ యాప్స్ , ప్రైవేట్ ఫైనాన్స్ లను, వడ్డీ వ్యాపారం ఆశ్రయించి నష్టపోకూడదని గవర్నమెంట్ ద్వారా గుర్తింపు పొందిన మాక్స్ సొసైటీ నందు సభ్యత్వం తీసుకొని పొదుపు రుణ అవకాశాలను వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజినల్ హెడ్ అబ్దుల్ హమీద్ తెలిపారు. బుధవారం అనుముల మండలం అనుముల గ్రామంలో శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ థ్రిఫ్ మరియు క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అండ్ ఎఫ్ బి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి మానవ వనరుల సమీకరణ, ఫైనాన్స్ బ్యాంకులతో పోటీగా ఎదగడం భవిష్యత్తులో ఊహాత్మక మార్కెట్ రికవరీ బ్రాంచ్ లో విస్తరణ ఎంప్లాయిస్ కు ఖాతాదారులకు మెరుగైన కమ్యూనికేషన్ మొదలు అంశాలపై తెలియజేశారు. హాలియా పట్టణం, అన్ని గ్రామాలలో ఫినో పేమెంట్ బ్యాంకు మినీ బ్యాంకు ద్వారా ఎన్ పి సి ఐ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సోమనబోయిన శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరు నారాయణ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎడవల్లి సోమశేఖర్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, తక్కలపల్లి సైదులు, మాతంగి కాశయ్య, గ్రామ యువకులు, సిబ్బంది, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పలు జాతర కార్యక్రమాలలో పాల్గొన్న బుసిరెడ్డి

**పెద్దవూర, ఫిబ్రవరి 12 ప్రభాత వార్త**



సుంకిశాల తండా ముత్యాలమ్మ తల్లి జాతరకు బుధవారం ముఖ్య అతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తదనంతరం మాజీ సర్పంచ్ జ్యోతి రామకృష్ణ, గ్రామస్తుల ఆధ్వర్యంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. తదనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. బోనూతల శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి బుధవారం ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో తిరుమలగిరి సాగర్ మండల మాజీ ఎంపీపీ యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,తిరుమలనాథ గుడి చైర్మన్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి,కల్లూరి జానకి రామిరెడ్డి,కార్తీక్ రెడ్డి,పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,షేక్ ముస్తాఫ,చామల జయంత్ రెడ్డి,ఇస్రం లింగస్వామి,వంగాల భాస్కర్ రెడ్డి,తేరా అఖిల్ రెడ్డి,గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,కోడుమూరి నారాయణ రెడ్డి, అనుముల కోటేష్, పగిళ్ళ కోటేష్,పోలోజు రమేష్ చారి,నితిన్, పాశం శ్రీనివాస రెడ్డి, వెంకన్న యాదవ్,వైడిఆర్ బిటిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం,ఇస్రం ప్రశాంత్ మరియు ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## మద్యం శాఖ మంత్రి ఉన్నాడు కానీ విద్యా శాఖ మంత్రి లేకపోవడం బాధాకరం

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

**దేవరకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని విద్యార్థులకు అంద వలసిన స్కాలర్ షిప్స్ , ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయ కుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతూ సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మద్యం శాఖ మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు



ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగు తుందన్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలో ఈనెల 19 , 20 తేదీలలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులకు ఈ సందర్భంగా వెంకటేష్ పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు,

# గీత కార్మికుని కుటుంబానికి ప్రసన్న రాజ్ పరామర్శ

**కట్టంగూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

కట్టంగూర్ మండలం నారెగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత పారిశ్రామిక సొసైటీ మాజీ అధ్యక్షులు ఆకుల ఎల్లయ్య అనే గీత కార్మికుడు తన కుల వృత్తి నేపథ్యంలో ఛత్తీస్ ఘడ్ వెళ్లి కల్లు గీస్తున్న అతనికి అనుకోకుండా పక్షవాతం రావడంతో నారగూడెం తీసుకువచ్చారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ బుధవారం ఆకుల ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మండలంలోని కలిమెరలో చింతల పుల్లయ్య, కట్ట మల్లయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి ఏడుకొండలు, తెలంగాణ గౌడ సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్, చిట్యాల రాజిరెడ్డి, తెలంగాణ గౌడ సంక్షేమ నియోజక వర్గం నాయకులు పుట్టల వెంకన్న గౌడ్, తిరుపతి గౌడ్, తండు సోమయ్య గౌడ్, ఆకుల నరేష్ గౌడ్, డెంకెల సందీప్ గౌడ్, ఆకుల సందీప్ గౌడ్, హరీష్ గౌడ్, మండల నాయకులు మేకల రమేష్, శిశుపాల్ రెడ్డి. జాన్ రెడ్డి ఖమ్మం పాటి నాగరాజు గౌడ్ తండు సోములు, కత్తుల సుదర్శన్, కత్తుల నాగయ్య, రూపని వెంకటయ్య,కుంచం వెంకటయ్య, కుంచం రోశయ్య చింతల నాగరాజు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గుండె పోటుతో షేక్ మహబూబ్ మృతి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఖాజా మొహినూద్దీన్ తండ్రి షేక్ మహబూబ్ (85) గుండె పోటుతో తమ గృహంలో బుధవారం మృతి చెందారు. ఆయన కొంతకాలం నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో హాస్పటల్ వెళ్లే క్రమంలో స్వర్గస్తులయ్యారు. షేక్ మహబూబ్ పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, మీడియా, పత్రికా ప్రతినిధులు హాజరై వారి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## గ్రామాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**



గ్రామీణ ప్రాంతాల్లోని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ అన్నారు. బుధవారం అనుమల మండలం పేరూరు గ్రామంలోని సబ్ సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇమ్యునైజేషన్ సెషన్ ను సందర్శించి ఆశా కార్యకర్తల, డ్యూ లిస్టు, ఈడిడి, హైరిస్క్, పి ఎన్ సి సెషన్ సైట్ రిజిస్టర్లను తనిఖీ చేసి ఆశ కార్యకర్తలకు తగిన సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా చవ్వాకుల రాజు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా హాలియా మున్సిపాలిటీకి చెందిన చవ్వకుల వెంకటరమణ రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ ఇండియా చాప్టర్ షేక్ గౌస్ రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

## ఈతకు కొట్టేందుకు వెళ్లి.. నీట మునిగి యువకుడు మృతి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

సరదాగా కాల్వలో ఈత కొట్టేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాడు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన ఖమ్మంపాటి సైదులు కుమారుడు అరవింద్(20) తన అమ్మమ్మ ఊరైన మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామానికి వెళ్లాడు. మంగళవారం గ్రామ సమీపంలో నల్లగొండ మండలం నర్సింగ్ భట్ల గ్రామ పరిధిలోని ఎస్ఎల్బీసీ కాల్వలోని నీటిలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అరవింద్ ప్రమాదవశాత్తు కాల్వలోని నీట మునిగి మృతిచెందాడు. అరవింద్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన నేరడకు తీసుకొచ్చారు. చేతికందొచ్చిన బిడ్డ తనువు చాలించడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించడం అందరినీ కలచివేసింది. కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి.

# మానవసేవే మాధవసేవ గా ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలి

**తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు నన్నూరి నర్సి రెడ్డి**



**మునగాల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** మానవసేవే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు నన్నూరి నరసింహారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముకుందా పురం లో ని ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన యలమంచిలి ఆదిశేషసాయి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు నిర్మించిన అదనపు నాలుగు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన శిలాఫలకాన్ని ఆవిష్క రించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ కార్యక్రమాల లో పాలు పంచు కోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఆదర్శవంతంగా పెంచి మంచి సత్ప్రవర్తనతో ముందుకు పోయేలాగా మంచి విద్యాబుద్ధుల ను నేర్పించాలన్నారు. నేడు మనం మన తల్లిదండ్రుల పట్ల ఎలా ప్రవర్తిస్తామో మన పిల్లలు భవిష్యత్తులో అలాగే ప్రవర్తిస్తారని అన్నారు . మన ఎదుగుదలకు మనకోసం ఎన్నో రకాలుగా అహర్నిశలు కృషిచేసి పెంచి పెద్ద చేసిన మన తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో కంటికి రెప్పలాగా కాపాడుకోవాలని తెలిపారు. సమాజం లో అనాధ శరణాలయాలు ఉండాలని వృద్ధాశ్రమాలు ఉండకూడదని అన్నారు. ఎవరూ లేని వారు అనాధలకు ఆశ్రయం కల్పించేందుకు మాత్రమే ఈ అనాధ శరణాలయాలు ఉపయోగ పడాలని తెలిపారు. వృద్ధాప్యం వచ్చాక పిల్లలు ఉండి తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలోకి పంపిం చడం బాధాకరమని అన్నారు . కుమా రుడు జ్ఞాపకార్థం యలమంచిలి శ్రీనివాస రావు విజయలక్ష్మి దంపతులు ఇలా అనాధ ఆశ్రమంలో వారికోసం నాలుగు రూములు కట్టించడం అభినందనీయమని అన్నారు.. ప్రతి ఒక్కరూ శ్రీనివాస రావు దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని అలాగే గత 25 సంవత్సరాలుగా సమాజ సేవలో భాగంగా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న నాగిరెడ్డి విజయమ్మ సేవలు అభినందనీయమని అన్నారు . డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, కోదాడ డిఎస్పి యం శ్రీధర్ రెడ్డి. ముత్తవరపు పాండురంగారావు దాతలు యలమంచిలి శ్రీనివాసరావు విజయ లక్ష్మి దంపతులు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ వెంకట నరసయ్య ఒరుగంటి ప్రభాకర్ మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ,పబ్బాగీత , నర్ర సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

*నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన మందుల రాంబాబుని నియమించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని ప్రైవేట్ టీచర్లందరికీ పిఎఫ్ సదుపాయం ఏర్పాటు చేయాలని, అర్హులైన ప్రైవేట్ టీచర్లందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని 10 శాతం ఇందిరమ్మ ఇండ్లను ప్రైవేటు టీచర్లకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. మందుల రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా తనను నియ మించినందుకు రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం నాగమణికి, జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు కు, కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, త్వరలోనే నియోజకవర్గ, మండల కమిటీ లను నియమిస్తానని తెలిపారు.

# కార్పొరేట్ కు దీటుగా కోదాడ రేస్ కళాశాల ఉత్తమ ఫలితాలు

**రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి**

**.... కోదాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకై నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కోదాడ రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు ఎస్. దీక్షిత 98.79, పి సూర్య ప్రకాష్ 98.43, ఎస్.డి హుజాఫా 98.34, పి రోహిత్ రెడ్డి 98.02, సిహెచ్ కేఎస్ స్వరూప్ రెడ్డి 96.14, కే మణికంఠ 96.12, పి వంశీ 96.11 పర్సంటైల్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి అభినందించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు స్వర్గీయ బాణాల వెంకట్ రెడ్డి ఆశయాల సాధన మేరకు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండాలని గ్రామీణ ప్రాంత పేద,



మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కోదాడలోనే రేస్ కళాశాల స్థాపించి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. పక్కా ప్రణాళిక, అంకితభావంతో తమ కళాశాల అధ్యాపకులు పనిచేయడం వల్ల ఈ విజయం సాధ్యమైందన్నారు. గతంలో కూడా అనేక ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ రేస్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారావు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాసరావు విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



*కోదాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వ్యాధి విస్తరిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. శ్రీనివాస రావు సూచించారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చే కోళ్ల రవాణా వాహనాలను మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ చెక్పోస్ట్ వద్ద తనిఖీ చేసి మళ్లీ ఆంధ్ర ప్రదేశ్ కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తికి ముఖ్యంగా వాహనాలు కారణం అవుతాయి, కావున వాహనాలను సానిటైజ్ చేయాలని, చనిపోయిన కోళ్లను గుంత తీసి , సున్నం పోసి, పుడ్చాలని, బయట కాల్వలో, ఆరుబయట ప్రాంతాల్లో పడేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. పెంటయ్య , కోదాడ మండల పశు వైద్య అధికారి డా . మధు, పశువైద్య సిబ్బంది చిరంజీవి , మరియు శ్రీను పాల్గొన్నారు


## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*

నడిగూడెం, కరివిరాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగిస్తున్నందున నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కె. సైదయ్య తెలిపారు. చెన్నకేశవపురం, వెంకట్రాంపురం, నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి లిఫ్ట్ ఫీడర్ కు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నందున ప్రజల సహకరించాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రవీంద్ర కుమార్

*దేవరకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*



డిండి మండలంలోని దాసరి నెమలి పూర్ గ్రామంలో జరిగే శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ బుధవారం పట్టణంలో తన నివాసంలో ఆవిష్కరించారు. మార్చి 2 నుంచి 6 వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రం, గంగిడి నరేందర్ రెడ్డి, గంగిడి కొండల్ రెడ్డి, పసునూరి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



**మునగాల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** మునగాల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన అమరోజు సోమయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో ఆ కుటుంబానికి నిత్యవసర సరుకుల ను బీసీ సంఘం మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల నాగరాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సోమయ్య దినసరి కూలీ పని చేపట్టి జీవనాధారం గడిపేవారున్నారు. ఆయన అకాల మరణం కుటుంబానికి తీరనిలోటున్నారు. తమ వంతు ఆర్థిక చేయుతగా 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్ ,తంగెళ్ల బుచ్చిబాబు, వల్లోజు జానకి రాములు, సుంకరి. సతీష్ సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి తొట్టెలను వినియోగంలోకి తేవాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*

గ్రామాల్లో నిర్మించి నిరుపయోగంగా ఉన్న నీటి తోటలను వినియోగంలోకి తేవాలని పలువురు రైతులు కోరుతున్నారు. వేసవిలో పశువులు నీరు తాగేందుకు గాను గ్రామాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వము నీటి తొట్టెలను నిర్మించింది. ఒక్కొక్క నీటి తొట్టె 5000 రూపాయలు ఖర్చు చేసి నిర్మించగా ఏళ్ల తరబడి గ్రామాల్లో నిరుపయోగంగా ఉంటున్నాయి. వాటిల్లో చెత్తాచెదారం పోస్తున్నారు. ఈ నీటి తొట్టెలను గ్రామపంచాయతీ నిర్వహించాలి. కొంతకాలంగా పట్టించుకోకపోవడంతో దెబ్బతిని నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. వేసవి కాలం ప్రవేశిస్తున్నందున నీటి తొట్టెలను శుభ్రపరిచి నీటిని నింపితే పశువులు నీరు తాగేందుకు ఎంతగానో దోహదపడుతుంది. కొన్ని తొట్టెలు దెబ్బతిన్నాయి. మరి కొన్ని గ్రామాల్లో ఎందుకు పనికి రాకుండా తయారయ్యాయి. అధికారులు దృష్టి పెడితే నీటి తొట్టెలకు మరమ్మతులు జరిపించి వినియోగం లోకి తేవచ్చు. వేసవిలో పశువుల దాహార్తి తీరుతుంది. పూర్తిస్థాయిలో నీటి తొట్లు దెబ్బతినకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటే ఇబ్బందులు ఉండేవి కావు. ఇప్పటికైనా గ్రామాల్లో అధికారులు స్పందించి నీటి తొట్టెల వినియోగానికై చర్యలు తీసుకోవాలని పలు రైతులు కోరుతున్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం:

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు సీఎం, కలెక్టర్, డీఈవోలు గా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు. సీఎంగా కోరే మణికంఠ, ఎంపీగా కోరే సాయి చరణ్, కలెక్టర్‌గా పబ్బతి ప్రియాంక, డిప్యూటీ కలెక్టర్ ఈశ్వర్ వర్ధన్, డీఈవోగా బొడ్డు శ్రోణిత, ఎంపీపీ మాద సాహితి పలు రకాల వేషధారణలో వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అలాగే పాఠశాల హెచ్ఎంగా బూడిద జ్యోష్ణతో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం జ్యోష్ణ



విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నరసయ్య, వైస్ ప్రిన్సిపాల్ కొమిరెశెట్టి ఐలయ్య ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసీన్, సుధాకర్, లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, శైలజ, గంగ, కృష్ణవేణి, మమత, అపరాజిత, లక్ష్మి, ఉపేంద్ర, మానస, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూడిద శేఖర్ వీరితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఒక్క రోజులోనే రైతు నీటి కష్టాలకు పరిష్కారం

*..బొమ్మలరామారం ఫిబ్రవరి 12 వార్త*

:రైతుల ముఖంలో సంతోషం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో కొండపోచమ్మ ప్రాజెక్ట్ ద్వారా వచ్చే కాలువను ఆయన సందర్శించి తిమ్మాపురం, ప్యారారం, సోలిపేట, చెరువులకు వచ్చే కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నీటి సమస్య తీరుస్తానని మాట ఇచ్చానని ఒక్కరోజులోనే పరిష్కారం చూపిస్తాను అని మాట ఇచ్చాను అని దాంట్లో ద్వారా కొండా పోచ్చమ్మ ప్రాజెక్ట్ నుండి గోపాలపురం లో వున్నా కాలువ ద్వారా బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపురం నుండి మేడిపల్లి గ్రామల వరకు రైతులకు నీటి సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని అన్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ తమ సమస్య విని 24 గంటలు కూడా కాకముందే కొండపోచమ్మ ప్రాజెక్ట



ద్వారా మా చెరువులకు నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మండల జేఏసీ అధ్యక్షులు చిలువేరు రాజామల్ల రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామి, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, ధీరావత్ స్వామి నాయక్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర

*,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*



పోలింగ్ నిర్వహణలో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి అన్నారు.బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికలకు (ఆర్డినరీ ఎన్నికలు 2025) సంబంధించి స్టేజ్ 1, స్టేజ్ 2 కు సంబంధించిన ఎన్నికల అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి.నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో స్టేజ్ 1, స్టేజ్ 2 యొక్క పాత్ర అనేది చాలా కీలకమైనదని అన్ని ఎన్నికలలో చాలా కీలకమైనదని, స్టేజ్ 1, స్టేజ్ 2 అని వివరించారు. శిక్షణ కార్యక్రమం ఉద్దేశిస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సునంద ,మాస్టర్ ట్రైనర్స్ కడారి నర్సిరెడ్డి,హరినాథ్ రెడ్డి, చిత్త రంజన్, అశోక్,నరేందర్ రెడ్డి, తడక రాజు, స్టేజ్1, స్టేజ్ 2 అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ


*బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*



మండలంలోని రహీంఖాన్ గూడ గ్రామంలోని గల శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 1,2 మూడు రోజుల జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు జంగయ్య, శ్రీనివాస్, రామారావు, శ్రీశైలం, సత్తిరెడ్డి, రాంరెడ్డి, కాటమయ్య, రాజేశ్వర్, నరహరి, శంకర్, బాలయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



:దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ మహాధర్నాని ఉద్దేశించి లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతి ఫిబ్రవరి 15 జాతీయ సెలవు దినంగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. భారతదేశంలో బంజారాల జనాభా 16 కోట్లు,అలాగే తెలంగాణలో 40 లక్షల బంజారా ప్రజలు ఉన్నారని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో బంజారాల ఒకే భాషను మాట్లాడతారని అట్టి గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి అధికారిక భాషగా గుర్తించాలని డిమాండ్ చేశారు.తిరుమలలో హాతిరా మహారాజ్ యొక్క ఆస్తులను కాపాడాలని, టిటిడి బోర్డులో గిరిజనులకు పదవులు ఇవ్వాలని, లక్ష్మీస బంజారా సేవాలాల్ మహారాజ్ ఫోటోను సెంట్రల్ పార్లమెంట్ లో పెట్టాలని,తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, రాష్ట్రాల నుండి గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందించనియెడల పెద్ద సంఖ్యలో మరోసారి ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో భారీ సభ ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు,విద్యార్థి సంఘం జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సొసైటీ పాలకమండలని నిలిపివేయాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



:భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల సొసైటీ పాలకమండలిని కొనసాగించద్దని బుధవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, డిసిఓ శ్రీధర్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ చందుపట్ల సొసైటీ కాల పరిమితి ముగిసినందున సొసైటీ పాలకమండలి కొనసాగిస్తున్నారని, చైర్మన్ ని నాలుగు సార్లు సస్పెండ్ చేసినప్పటికీ కోర్టుల ద్వారా స్టే తెచ్చుకొని కొనసాగుతూ అనేక అక్రమాలు చేస్తున్నారని,రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బి సురేష్ గౌడ్ , కాలభైరవ, దంతూరి భాస్కర్, కరుణాకర్, అశోక్ , శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు

## ఆధిపత్య రాజకీయాల కోసమే గందరగోళం

*మోత్కూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

ఆధిపత్య రాజకీయాల కోసమే నియోజకవర్గంలో కొంతమంది గందరగోళం సృష్టిస్తున్నారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు బుధవారం ఆయన మోత్కూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై వ్యతిరేకత జరిగే ప్రచారంలో వాస్తవం లేదని, అభివృద్ధి చూసి ఓర్వలేని కొంతమంది ఆధిపత్యం కోసం కొందరు స్వార్థ రాజకీయ నాయకులు సృష్టిస్తున్న కృత్రిమ వ్యతిరేకత మాత్రమే అన్నారు. మందుల సామేల్ ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుండి ఈ ప్రాంత బిడ్డగా జిల్లా మంత్రుల, ఎంపీ సహకారంతో ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి నిత్యం నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. పాతవారిని పార్టీలో విబేధాలు సృష్టిస్తూ పార్టీకి నష్టం చేస్తున్నారని రు. రాబోయే ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని మీరు ఎలా ఉన్నా , మీతో కూడా కొందరు కష్టపడ్డ కార్యకర్తలు ఉన్నారని, వారిని ఆగం చేయకుండా పార్టీని బలోపేతం చేయడానికి అందరినీ కలుపుకుపోతే మంచిదని విజ్ఞప్తి చేశారు .ఇంతకాలం పార్టీకి దూరంగా ఉన్న కొందరు ఇప్పుడేదో తామే వాస్తవం కాంగ్రెస్ నాయకులమంటూ కాంగ్రెస్ కార్యకర్తల్లో, నాయకుల్లో ,గ్రామాల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

## జాతీయ ప్రతిభా పరీక్షల్లో "ఆదర్శ" విద్యార్థినుల హవా

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన జాతీయ ప్రతిభ స్కాలర్షిప్ ల పరీక్షల్లో మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాల చెందిన నలుగురు విద్యార్థినిలు తమ సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న మధుశ్రీ, ఐశ్వర్య, కీర్తన, మమత జాతీయ ప్రతిభా స్కాలర్షిప్ పరీక్షలు రాసి అందులో ఎంపికైనట్లు తెలిపారు. వారికి ప్రతి ఏడాది ఇంటర్మీడియట్ వరకు స్కాలర్షిప్ అందజేయను న్నట్లు తెలిపారు. ప్రతిభా స్కాలర్షిప్ లకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## డాక్టరేట్ అందుకున్న వీరమల్ల రామ్ నరసింహ గౌడ్

*రామన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త తెలంగాణ హైకోర్టు న్యాయవాది వీరమల్ల రామ్ నరసింహ గౌడ్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. నరసింహ గౌడ్ ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి పర్యవేక్షణలో న్యాయ శాస్త్ర విభాగంలో దేశంలోని చిన్న పిల్లలపై నేరాలు వాటి నివారణ అనే అంశంపై ఆరు సంవత్సరాలు పరిశోధన చేసి నివేదిక సమర్పించడంతో యూనివర్సిటీ వారు ఆయన పరిశోధన గుర్తించి ప్రతిష్టాత్మమైన డాక్టరేట్ పురస్కారాన్ని అందించగా బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని డాక్టర్ రేటు సాధించిన విషయాన్ని వారికి తెలియజేసి వారి చేతుల మీదుగా పట్టాను అందుకున్నట్లు రామ్ నరసింహ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు

# భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు



**మర్రిగూడ,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
గట్టుప్పల్ మండలంలోని నామాపురం గ్రామంలో లీప్స్,గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి ,విత్తన చట్టాలు,వ్యవసాయ చట్టాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భూ భారతి రూపశిల్పి, వ్యవసాయ చట్టాల నిపుణులు,సునీల్ ప్రస్తుత వ్యవసాయ ,భూ భారతి చట్టం రూపకల్పన సభ్యులు పాల్గొని మాట్లాడుతూ భూమి హక్కులు,వాటి అమలుపై గత 24 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తూ వచ్చామన్నారు. ధరణి చట్టంతో సంపన్నులకే అనేక లాభాలు జరిగాయని పేదలు భూమిపై హక్కును కోల్పోయారని ఆవేధన వ్యక్తం చేశారు.భూ భారతి చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేశామని,చట్టం అమలుకు ఆర్డీవో,తహసీల్దార్‌కు ప్రత్యేక అధికారాలు ఉన్నాయన్నారు.ఈ చట్టంద్వారా సాద బైనామీలు ,వాటి అమలు వేగవంతం అవుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా భూ చట్టాలు,విత్తన చట్టాలపై అవగాహన కల్పించడంకోసం నల్లగొండ జిల్లా లీప్స్,గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినభూ భారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, చట్టాలను అమలు చేసుకునేవిదంగా చైతన్యం కావాలన్నారు.ఈ చట్టం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు భూమి సునీల్,తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ దేశాయ్ ,హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవన్‌కుమార్, గ్రాస్ అధ్యక్షులు,ఫ్లోరోసిస్ విముక్త పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్,మాజి సర్పంచ్ కంచుకట్ల సంపత్,మహేశ్వరం సతీష్,పడగాల లింగయ్య,గొట్టిముక్కుల ప్రకాష్, రామకృష్ణ, కంచుకట్ల యాదయ్య,జాజుల యాదయ్య,ఈద శేఖర్,సురిగి వెంకటేష్, భీమనపల్లి రాములు,మాజి ఉప సర్పంచ్ దేవనపల్లి ధర్మయ్య,నడ్డి లచ్చయ్య, జనగాం యాదయ్య, హైదరాబాద్ జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

...సిఐ నవీన్‌కుమార్



**చింతపల్లి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సిఐ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల వీటినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణి కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాంపల్లి సిఐ నవీన్‌కుమార్ హాజరై విద్యార్తులకు లాస్ట్ రివిజన్ బుక్ అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి,వాటిని సాకారం చేసుకోవాలంటే కష్టపడి ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. మనం గమ్యం చేరాలంటే మనకున్న ఆయుధం చదువని,అందుకోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ప్రభుత్వ పాఠశాలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం సంతోషకరమైన విషయం అన్నారు.విద్యార్థులు ఏకాగ్రతతో ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.ఆన్‌లైన్ గేమ్‌లకు ,ఇతర విష సంస్కృతికి దూరంగా ఉంటూ తల్లిదండ్రుల శ్రమను వృధా పోకుండా పాఠశాలకు,గ్రామానికి,విద్యను బోధంచేగురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చేవిదంగా జీవితాలను ములుచుకోవాలని ఆయన విద్యార్థు లకు సూచించారు.నేటి సమాజంలో చాలామంది చెడుకు తొందరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకొందని,వాటన్నింటిని నియంత్రించా లంటే విద్యార్థిదశ నుండే మనం మారుతూ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల మాజి ఎంపిపి భవాని పవన్‌కుమార్,పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రీ పంపిణి

**చండూరు,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
లయన్స్‌క్లబ్ చండూరు సేవావారి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట 320ఈ రీజియన్ 4ఆర్‌సి గుడుపూరి వెంకటేశ్వరరావు సహకారంతో జెడ్పీ హెచ్‌ఎస్ చండూరులో బుధవారం100మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, డిక్షనరీ స్కేలు పంపిణి చేశారు.అదేవిదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారిగడ్డ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పిఎంజెఎఫ్ లయన్ మదన్ మోహన్‌రేపాల బహుకరించారు.ఈ సందర్భంగా మదన్‌మోహన్ రేపాల చేత యువత సాధికారత అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది గుడుపూరి వెంకటేశ్వరరావు, మదన్‌మోహన్ రేపాలను అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా ఆర్సి రీజియన్ చైర్‌పర్సన్ గడ్డం ప్రదీప్ కుమార్,లైన్‌క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ చండూరు సేవ సంగు జానయ్య హాజరయ్యారు.కార్యక్రమంలో కార్యదర్శి లతీఫ్‌పాషా,ట్రెజరర్ వెంకట్‌రెడ్డి,లవకుమార్, నాగరాజు, నెల్లూరి శ్రీనివాస్, జగదీష్,లయన్ పెద్దలు,పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్‌లు వాసంతి, రామలింగం, ఉపాద్యాయులు మద్దోజు సుధీర్‌బాబు,బొమ్మరబోయిన చందు,తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడికి ముందు జాగ్రత్తలుగా చర్యలు

**మర్రిగూడ,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
భగీరథ నీటిని పొదుపుగా వాడుకుంటూ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం శివన్నగూడ గ్రామంలో సమస్యలపై ప్రతి ఒక్కరితో చర్చించారు.నర్సి రెడ్డిగూడెం ,శివన్నగూడెం గ్రామంలో తాగునీటి సమస్యపై స్పెషల్ డ్రైవ్ చేశారు.అదేవిదంగా నీటిని వృధా చేయకుండా సరిపోయిన తరువాత కొళాయిని కట్టివేయాలని ప్రజలకు, విజియో దారులకు సూచించారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్యలు ఉన్నట్లయితే స్థానిక పంచాయతీ కార్యదర్శికిగానీ,సంబందిత అధికారులకు తక్షణం తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ఉన్నారు.






# మున్నూరుకాపు సంఘం నాయకుల అరెస్టు

**చండూరు,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైద్రాబాద్‌లో నిర్వహించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న బిఆర్ఎస్ యువజన రాష్ట్ర కార్యదర్శి శిరంశెట్టి శ్రీధర్‌బాబు ,సంగు జానయ్యలను బుధవారం చండూరు పోలీసులు అరెస్టు చేశారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మున్నూరుకాపులను తక్కువ సంఖ్యలో చూపించినందుకు రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్నవారిని అరెస్టు చేయడం ఖడిస్తున్నామన్నారు.

# మద్యపానం నిషేధానికి ప్రతిఒక్కరు సహకరించాలి

### ఏపూర్ లో మద్యపాన నిషేధానికి గ్రామ మహిళలు తీర్మానం

### బెల్టు దుకాణాలు ఎత్తివేయాలని గ్రామపంచాయతీ ఎదుట నిరసన

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మద్యంతో జరిగే అనర్థాలను గుర్తించిన మహిళలు తమ గ్రామంలో అమ్మొద్దంటూ ఆందోళన బాట పట్టారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో మద్యం నిషేధించాలని మహిళలు తీర్మానించుకున్నారు. ఆగ్రామానికి చెందిన మహిళలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో మద్యపానం నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఆగ్రామంలో ఉండే మద్యం బెల్టు దుకాణాలు వెంటనే ఎత్తివేయాలని నిర్వాహకులను హెచ్చరించారు. గ్రామంలో పాటలు పాడుతూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబాఆర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ దుకాణాల ఉన్నాయన్నారు. దీంతో యువత మద్యానికి బానిసలై అనారోగ్యం బారినపడటం, కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంతో పాటు ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించిన పలువురు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందడంతో కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. తమ గ్రామంలో ఎవరైనా తీర్మానాన్ని అతిక్రమించి మద్యం అమ్మితే రూ. లక్ష, సేవిస్తే రూ. 20వేలు జరిమానా విధించాలని, ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన, తాగిన వారి సమాచారం తెలిపిన వారికి రూ. 10వేలు బహుమానంగా ఇవ్వాలని మహిళలు, గ్రామస్తులు నిర్ణయించినట్లు వెల్లడించారు. నిషేధిత గుట్కా, సిగరెట్లు అమ్మిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మద్యం అమ్మిన వారి కుటుంబాలకు పెన్షన్లు, రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ పథకాలు అందకుండా చేయాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.





# ప్రపంచాన్ని సైన్సు వైపుకు మళ్లించిన మహనీయుడు డార్విన్

డా . బిల్లీ యాదయ్య ప్రధానాచార్యులు



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 12** నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డార్విన్ జయంతి సందర్భంగా ప్రధాన వార్యులు యాదయ్య మాట్లాడుతూ అజ్ఞానం, అశాస్త్రీయత, అంధ మతవిశ్వాసాలు రాజ్యమేలుతున్న పద్దెనిమిదో శతాబ్దం పూర్వార్థంలో జీవుల పోరాటం, రూపాంతరం, సుస్థిరతను ప్రకృతి ఆధారంగా పరిశోధించి జీవపరిణామ సిద్ధాంతంతో ప్రపంచాన్ని సైన్సు వైపుకు మళ్లించిన మహనీయుడు చార్లెస్ డార్విన్ . బుధవారం కళాశాల ప్రాంగణంలో జీవశాస్త్ర విభాగాలు నిర్వహించిన డార్విన్ జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా.బెల్లి యాదయ్య మాట్లాడారు. ప్రాకృతిక శాస్త్రవేత్తగా జీవుల పుట్టుక మనుగడ పై దశాబ్దాలు శ్రమించి జీవశాస్త్ర రంగంలో అనితర సాధ్యమైన రచనగా పేరుగాంచిన ఖీజాతుల ఆవిర్భావం పరిణామంఖీ అనే గ్రంథం ద్వారా సైన్సుకు డార్విన్ చేసిన సేవలు ఎనలేనివని, సామాజిక శాస్త్రాల వికాసానికి డార్విన్ పరిణామవాద సిద్ధాంతం ఎంతో మేలుచేసిందని, డార్విన్ సిద్ధాంతాన్ని రచనలను అధ్యయనం చేస్తూ విద్యార్థులు పరిశోధకులుగా సైన్సు అభివృద్ధికి తమవంతుగా కృషిచేయాలని ప్రధానాచార్యులు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసాచారి,సతీష్ మాట్లాడుతూ తన అరుదైన పరిశోధనల ద్వారా మానవ మస్తిష్కంలో పేరుకుపోయిన మూఢ ఆతవిశ్వాసాలపై తిరుగుబాటు దారుడిగా, జీవపరిణామ శాస్త్ర పితగా డార్విన్ మానవాళిచేత కొనియాడ బడుత న్నాడని, డార్విన్ వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విజేతలుగా ఎదగాలని అన్నారు.కార్యక్రమానికి వృక్షశాస్త్ర అధ్యాపకులు డా.శంకర్ సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు హరిత, మధు సూదన్ రెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్, శివశంకర్, నర్సింహాచారి కార్యాలయ సిబ్బంది వెంకన్న,సయ్యద్, సుదర్శన్,కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఖీడార్విన్ డేఖీ పై నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన భవాని,సుప్రియ, సమీన్ లకు ప్రధానాచార్యులు బహుమతులను అందజేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేసి



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఈరటి సత్తయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఆపార్టీ శ్రేణులతో కలిసి హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి ప్రకటించారు. రూ. 5వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, దేశబోయిన భిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చీమల వీరేశం, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, శంభులింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అరూరి నరసింహ, యాదవ సంఘం చైర్మన్ బైకాని నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, సుర్కంటి నర్సిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు అంతటి శోభ వెంకటేష్, కాటం సత్తయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, నాయకులు దేశబోయిన మల్లేష్, పబ్బుగిరి ప్రసాద్, మేడబోయిన సత్తయ్య, గోలి శంకరయ్య, గుర్రం జంగయ్య, కోరగోని చెన్నయ్య, మంకాల జంగయ్య, మేడి స్వామి, మిర్యాల మల్లయ్య, ఈరటి యాదయ్య, దుర్గం సత్తయ్య, చిన్నం బాబు, దేశబోయిన లింగస్వామి, ఈరటి లింగస్వామి, మిర్యాల ఐలయ్య, తాటికొండ సైదులు, అంశల శ్రవణ్, మేడి రాజు, కూరాకుల సుధీర్, గోలి నరేష్, దేశబోయిన మురళి, బైకాని మహేష్, ఎండి అమీర్, అరూరి శివకుమార్, ఈరటి శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంపై వేణుగోపాల స్వామి ఆశీస్సులు ఉండాలి

బంగారు కొండగా నల్లగొండను మారుస్తాం

– మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, గోపలాయపల్లి గ్రామం లో శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి బ్రహ్మోత్స వాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిరు కళ్యాణంలో పాల్గొని స్వయంగా స్వామివారి పల్లకి మోసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాల్లో వేలాదిగా పాల్గొంటున్న భక్త జనాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు.చెర్వుగట్టు తరువాత అంతటి పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందుతున్న హరిహర క్షేత్రం గోపలాయపల్లి వేణుగోపాలస్వామి సన్నిధి అని అన్నారు.కళ్యాణోత్సవం తరువాత మీడియా తో మాట్లాడిన ఆయన తెలంగాణ రాష్ట్రంలో ఆ వేణుగోపాల స్వామివారి ఆశీస్సులతో పాడి పంటలు, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.చెరువుగట్టు ఆలయాన్ని అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని,త్వరలో పనులు ప్రారంభిస్తామని అదే విధంగా వారిజాల వేణుగోపాల స్వామి ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం అని అన్నారు. చెరువుగట్టు జాతర తర్వాత ఈ ప్రాంతంలో రెండో పెద్ద జాతర వారిజాల వేణుగోపాలస్వామి వారి జాతర అని, స్వామివారి కళ్యాణోత్సవాలను కమనీయంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీకి, ఛైర్మన్ మోహన్ రెడ్డి మరియు అధికారులను అభినందించారు. ఆలయానికి కూతవేటు దూరంలోనే బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు నిర్మాణం జరుగు తున్నదని, రాబోయే రోజుల్లో మరింత అద్భుతంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం అని అన్నారు. ఆనాడు స్వర్గీయ వైయస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎస్.ఎల్.బి.సి సొరంగాన్ని మంజూరి చేయించాను, ఈ నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో ఎస్.ఎల్.బి.సి సొరంగం, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణమ్మను వేణుగోపాలస్వామి చెంతకు చేరుస్తామని,బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా రాబోయే వారం పది రోజుల్లో దాదాపు నలభైవేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.వచ్చే మే నాటికి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, 70 శాతం పూర్తయిన ఎస్.ఎల్.బి.సి సొరంగం పనులను పదేండ్లు కేసిఆర్ పక్కన పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అమెరికాకు పోయి బోరింగ్ స్పేర్ పార్ట్స్ తెప్పించామని,వచ్చే రెండు సంవత్సరాల్లో ఎస్.ఎల్.బి.సి సొరంగం పూర్తి చేసి నల్లగొండను బంగారు కొండగా మారుస్తానని, ప్రతీ ఎకరాకు నీళ్లిస్తాం, ప్రతీ ఇంటికి త్రాగునీళ్లిస్తామని దేవుడి ఆశీస్సులు, ప్రజల అభిమానంతో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడింది, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పాలనను అందించి ప్రజల గుండెల్లో ప్రభుత్వాన్ని నిలబెడుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తుల ఉషయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,సీని గార్లపాటి రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కందిమల్ల శిశిపాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, కిట్టు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్,నాయకులు చెరుకు యాదగిరి, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ,మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ దార యాదయ్య,నేతగాని కృష్ణ ,గడుసు శశిధర్ రెడ్డి ,యానాల రామ్ రెడ్డి ,ప్రజ్ఞాపురం సత్యనారాయణ ,దోర్నాల రామచంద్రు, ఇదుకుళ్ళ భిక్షమయ్య,సంపత్, ఐతరాజు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న దైద రవీందర్

నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 12



నార్కెట్పల్లి మండలం లో నీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొ న్నకాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తుల ఉషయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి బాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల శిశిపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి కిట్టు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకు యాదగిరి చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ ప్రజెంట్ మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య నేతగాని కృష్ణ గడుసు శశిధర్ రెడ్డి యానాల రామ్ రెడ్డి ప్రజ్ఞాపురం సత్యనారాయణ దోర్నాల రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

# బాబురావు మృతదేహానికి ఎమ్మెల్యే సతీమణి పుష్ప ఘన నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు చేపూరి బాబురావు కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందు తూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి, తెలంగాణ సాంస్కృతిక కళాకారిణి వేముల పుష్ప బుధవారం ఆగ్రామంలోని బాబురావు నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. బాబురావు మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డి నాయకులు జడల చిన్నమల్లయ్య, ఏర్పుల పరమేష్, పొట్లపల్లి రవి, నూతి వెంకన్న, తెల్సూరి సైదులు, ఏర్పుల దామోదర్, గుండెపూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఓటమిని తట్టుకునే శక్తిని, జట్టుగా గెలుపొందే పట్టుదలని ఇస్తాయి

కె .శివరాం రెడ్డి, డీఎస్పీ

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 12*





నల్గొండ సబ్ డివిజనల్ స్థాయిలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మొదలు పెట్టిన కబడ్డీ పోటీలు ప్రారంభం తేదీ 12.02.2025 రోజున నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ప్రతిష్టాత్మ కంగా మొదలుపెట్టిన మిషన్ పరివర్తన్ యువతేజం లో భాగంగా పిలుపునిచ్చిన కబడ్డీ పోటీలు పోలీస్ స్టేషన్ స్థాయిలో పూర్తిచేసుకుని ఎంపిక కాబడిన క్రీడాకారులను సబ్ డివిజన్ స్థాయిలో కబడ్డీ పోటీలను ఈరోజు నల్గొండ డి.ఎస్.పి కె శివరాం రెడ్డి నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో సబ్ డివిజన్లోని 14 పోలీస్ స్టేషన్ల పరిధిలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో డి.ఎస్పి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంచు తాయని, అదే విధంగా క్రీడలను అలవాటుగా చేసుకుంటే జీవితంలో వచ్చే ఒడిదుడుకులను, అనుకోని పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం వస్తుందని, అదేవిధంగా ఓటమిని కూడా కసితో, పట్టుదలతో ప్రయత్నించి గెలుపుకి నాందిగా మలుచుకోగలుగుతారు అని, జట్టుగా కలిసి ఓటమిని జయించే దృఢత్వం పెరుగుతుందని తెలిపారు. యువత చెడువ్యసనాల బారిన పడుతున్నారని, చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యల దాకా వెళ్తున్నారని, మానసిక ధైర్యాన్ని కోల్పోతున్నారని, అదే క్రీడలను మన రోజువారి చర్యలో భాగంగా చేసుకుంటే ప్రతి విషయానికి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరని, క్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి నల్గొండ వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నల్గొండ టూ టౌన్ సీఐ రాఘవరావు, శాలి గౌరారం సీఐ కొండల్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ రాజు, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్ నల్గొండ టూ టౌన్ ఎస్ఐ నాగరాజు, నల్గొండ వన్ టౌన్ ఎస్ఐలు శంకర్, సందీప్ రెడ్డి, కనగల్ ఎస్ఐ విష్ణు, అదేవిధంగా నల్గొండ జిల్లాలో వివిధ పాఠశాలల్లో పీఈటీలు, పిడి లుగా పనిచేస్తున్న గిరిబాబు, బాలరాజు, సత్యనారాయణ, శంభు ప్రసాద్ లు, క్రీడాకారులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ అధికారులు పరిశోధన కార్యక్రమాలను కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ప్రభాత వార్త,కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 12** ( మొక్కలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ) ( అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి) బుధవారం ఆమె నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి లో ఉన్న ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. పరిశోధన కేంద్రం ద్వారా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ బత్తాయి, నిమ్మ పంటలపై పరిశోధనలతో పాటు మేలైన మొక్కలను తయారు చేసి రైతులకు అందజేస్తున్నారు. జిల్లాలో 43000 ఎకరాలలో బత్తాయి, తొమ్మిది వేల ఎకరాలలో నిమ్మ తోటలు పంటలు పండిస్తుండగా, వీటి ద్వారా ఇంకా మెరుగైన దిగుబడులు వచ్చేలా రైతులకు మంచి మొక్కలను తయారు చేసే విధంగా పరిశోధన కొనసాగించాలని అన్నారు.రాళ్లు, రప్పలు ఉన్న భూములలో కుంకుడు పంటను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అంతేగాక నల్గొండ జిల్లాలో కొత్త ఉద్యాన పంటలు పండించేందుకు కొత్త పంటలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇందుకు కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం సహకారం తీసుకో వాలని చెప్పారు . జిల్లాలో తాటి, ఈత చెట్లను పెంచే విధంగా చూడాలని అన్నారు. అలాగే కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని మరింత తీర్చిదిద్దాలని సూచించారు. కాగా పరిశోధన కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నీటి కొరత ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన పరిశోధన కేంద్రంలో ఉద్యాన నర్సరీ పెంచేందుకుగాను 25 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇన్పుట్ డీలర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి వారితో మాట్లాడారు. జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సాయి బాబా, సీనియర్ సైంటిస్టు రాజు గౌడ్, ట్రైనింగ్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# కట్టంగూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించిన విదేశీ బృందం

*కట్టంగూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్, విదేశీయుల బృందము మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలో గల గంగాదేవి గూడెంలో గల కట్టంగూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీని (యఫ్..పి.ఓ)ను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి నిమ్మకాయ ద్వారా ఉత్పత్తులు, రైతుకు మేలు గురించి వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం, ఫర్టిలైజర్స్, పచ్చడి తయారీ, కోల్డ్ స్టోరేజ్, ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్ హౌస్, వ్యవసాయం యంత్రాలు, సిహెచ్ సి సెంటర్ సందర్శించారు. తపోవనం, ఆర్గానిక్ ఫార్మింగ్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు. పత్తి కట్టే తో బయోచార్ విధానం ద్వారా పంట పొలాలకు కర్బన శాతం పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛ శక్తి ఆఫ్ గ్రిడ్ సోలార్ పవర్ ప్రొడక్షన్ ప్లాంట్ల ఏర్పాటుకు నిరుపేద మహిళల యూనిట్ ఏర్పాటుకు ప్రతీక్ ఫౌండేషన్ సహకారం ద్వారా ఒక్కొక్కరికి రూ.లక్ష విలువైన సోలార్ బ్యాటరీనలను 50 మంది మహిళా అవకాశం కల్పిస్తున్నామని బృందం సభ్యులకు వివరించారు. నిరుపేద మహిళా ఆర్థిక సహకారం అందించి తీర్చిదిద్దడం ద్వారా సామాజిక మార్పు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఐ ఆర్ డి ఎస్ రమేష్, ఎఫ్ పిఓ సలహాదారు, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహా రెడ్డి, ఎఫ్ పిఓ చైర్మన్ చౌగోని సైదమ్మ, సీఈఓ నరసింహా, డైరెక్టర్ అనంతరెడ్డి, ధర్మారెడ్డి, సిబ్బంది, రమేష్, యుగేందర్, ఓంకార్, పద్మమ్మ.రైతులు పాల్గొన్నారు.





## నల్లగొండ వార్త

# ప్రజలలో అవగాహన కల్పించేందుకు మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 12** బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు .అనంతరం మాట్లాడుతూ కలెక్టరేట్లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు బాగుందని, ఇదేవిధంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, ముఖ్యమైన పట్టణాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ఇలాంటి మోడల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని చెప్పారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఒకటి. జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుపటి లక్ష్మయ్య, నర్రా వెంకటయ్య, మాచర్ల శ్రీనివాస్, నర్రా శోభన్ బాబు తో పాటు పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు వివిధ పార్టీల నేతలు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, జీవన్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, బాలు, సత్యం, నరియా నాయక్, కొర్ర శంకర్, బిక్కు నాయక్, యాదయ్య, మధు యాదవ్, చరణ్, నరసింహా, కృష్ణ, శ్రీను, కిషోర్, వినోద్, విశ్వేశ్వర్, ప్రశాంత్, శ్రీను, పెద్దయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# యూనియన్ జెండా ఆవిష్కరణ

**డిండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** 75 సంవత్సరాలు వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం రోజున డిండి మండల కేంద్రంలో 1104 యూనియన్ ఆధ్వర్యం లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో డిండి సెక్షన్ లీడర్ గా శివ శంకర్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, డివిజన్ నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, ధన్ సింగ్, నరేందర్, ప్రతాపరెడ్డి, ప్రేమయ్య, ప్రభాకర్, సూర్య, ఆంజనేయులు, పాపయ్య, శ్రీధర్ రెడ్డి, రవి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందజేస్తాం



మిర్యాలగూడ. ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకే అందేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి(బీలిలి) అన్నారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ ను సమాయత్తం పర్చే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని అవంతిపురం, ఆలగడప, రాయినిపాలెం, ఊట్లపల్లి, తక్కెళ్ళపాడు, కాల్వ పల్లి, తడకమళ్ళ ఎంపీటీసీల పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు. పార్టీకి కార్యకర్తలే పునాదని, కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి నాయకుడి ది అన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తల కు అండగా ఉంటామన్నారు. ఆ గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, లోక్సభ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. మాజీ ఎంపీపీ ఎస్ కే జిందా. మండల నాయకులు గుండు నరేందర్ గౌడ్. మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచు ఎన్నికలే ముందు నిర్వహించాలి

గరిడేపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

:రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో బుధవారం జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది దాటిందని అప్పటినుంచి గ్రామ పంచాయతీల పాలనా అస్తవ్యస్తంగా మారిందన్నారు. అభివృద్ధికి మారుపేరుగా పల్లెలే పట్టుకొమ్మలుగా చెప్పుకునే పాలకులు గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించకుండా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరిపేందుకు ప్రయత్నించడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు వచ్చే నిధుల విషయంలో రాష్ట్రాలపై వివక్ష చూపుతూ బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రం నిధులను కేటాయిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్రాలకు నిధులను కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తూ ఉండడంతో గ్రామాల్లో నల్లాలు బాగు చేసేవారు లేక, కనీసం మురుగు కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లి వారే లేరని , వీధి దీపాలు రిపేరు చేసే నాధుడే లేడని దీంతో గ్రామీణ వ్యవస్థ కుంటుపడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎలాంటి వివక్ష లేకుండా అన్ని రాష్ట్రాలకు వాటి జనాభాకు అనుగుణంగా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా మొదట గ్రామపంచాయతీల కు ఎన్నికలు నిర్వహించాలని తద్వారా సర్పంచులుగా



ఎన్నికైతే పల్లెల్లో పనులు జరుగుతాయని తెలిపారు. గ్రామాల్లో మాజీ సర్పంచ్లకు రావలసిన పెండింగ్ బిల్లును కూడా వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచనలను మార్చుకొని మొదట సర్పంచి ఎన్నికలు నిర్వహించి అనంతరం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోసపాటి బిక్షం, మండల సిపిఎం కమిటీ సభ్యులు బొల్లేపల్లి శ్రీనివాస్, తుమ్మల సైదయ్య, భూతం నాగరాజు, సోమయ్య, ఎల్లావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలిపించండి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట

)తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాకు ఆర్యవైశ్యులు ఓట్లు వేసి గెలిపించాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం సంగం అధ్యక్షులు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్స్ సభ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర కలిగిన మన ఆర్యవైశ్య మహాసభకు ఎందరో మహానుభావులు సేవలందించారని అలాంటి మహాసభకు వచ్చే అధ్యక్షుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున నన్ను గెలిపించినట్లయితే ఆర్యవైశ్యుల జాతి ఉన్నతికి ఆర్యవైశ్యుల ఐక్యతకు తోడ్పడుతానని తెలిపారు. 1999 నుండి సంఘం కూడా పదవులు పొంది ఆర్యవైశ్య సంఘంలో వివిధ పదవులు పొంది ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎంతో పాటుపడినని తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా నన్ను గెలిపించినట్లయితే ఉప్పల్ బాగాయత్ లో మహాసభ కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో శాశ్వత భవన నిర్మాణము, హాస్పిటల్, వృద్ధాశ్రమం, గర్ల్స్, బాయ్స్ హాస్టల్ నిర్మాణాలు చేపడతానని తెలిపారు. మహాసభ ఎన్నికలను విధిగా రెండు సంవత్సరాలకు ఒకసారి కచ్చితంగా జరిగే విధంగా జిల్లా సంఘాలు మండల సంఘాలు, పట్టణ సంఘాలు ఒకసారి ఎన్నికల నిర్వహించే విధంగా మార్పులు చేసి ఎన్నికల నిర్వహణకు కన్వీనర్లను నియమిస్తానని అన్నారు. మహాసభలో రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికను ఒక పర్యాయం ఉత్తర తెలంగాణకు ఒక పర్యాయం, దక్షిణ తెలంగాణకు ఇంకో పర్యాయం, సెంట్రల్ తెలంగాణ గా మూడు ప్రాంతాల విభజించి ఎన్నికల నిర్వహించే విధంగా చర్యలు చేపడతామన్నారు. వెయ్యి మంది మహాసభ జీవిత సభ్యులుగా చేర్పించిన వారిని మహాసభలో శాశ్వత స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఆర్యవైశ్య కమ్యూనిటీ కి సంబంధించిన అన్ని సంఘాలను ఒకే వేదిక పైకి తీసుకు రావడానికి కృషి చేస్తానన్నారు. మహాసభ నియమాలు ప్రకారం ఏ జిల్లాల సభ్యత్వం ఎంత ఉందో అట్టి సభ్యత్వం డబ్బులపై వచ్చే వడ్డీ సగం ఆర్యవైశ్య మహాసభకు , సగం జిల్లా ఆర్యవైశ్య మహాసభలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్యవైశ్య మహాసభ డైరెక్టరి తోపాటు మహాసభ మాస పత్రికను పున రుద్ధరిస్తానని తెలిపారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్యులను రాజకీయంగా ఎదగడానికి మహాసభ నుండి అన్ని విధాల చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు న్యాయపరమైన సలహాల కొరకు పర్మినెంట్ లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళ్యాణమస్తు కార్యక్రమంలో భాగంగా బీద ఆర్యవైశ్యులకు ఉచిత వివాహము, ఆర్యవైశ్యుల పెళ్లి చూపుల కొరకు మహాసభ భవనంలో ప్రత్యేక వసతి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాదులో వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కౌన్సిల్ సభ్యులు మీలా మహదేవ్, ఇమ్మడి సోమ నరసయ్య, కక్కిరేణి శ్రీనివాస్ ,మొరిశెట్టి శ్రీనివాస్, బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్, బండారు రాజా, గోపారపు రాజు, కక్కిరేణి చంద్రశేఖర్, మంచాల రంగయ్య, మీలా వంశీ పాల్గొన్నారు.



# ముగిసిన గోశాల పూజలు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)



సూర్యాపేట సాయిబాబా ఆలయం ప్రక్కన నూతనం గా నిర్మించిన గోశాల ప్రారంభ పూజలు బుధవారంతో ఘన ముగిశాయి . ఈ సందర్భంగా వేద పండితులు గూడూరు గోపికృష్ణ నిత్యార్చన, సంపుటిత శ్రీ సూక్త సహిత లక్ష్మీ హోమం, సుదర్శన హోమం, శాంతి హోమం ప్రాయశ్చిత హోమం జయాది హోమం, మహా మంగళ పూర్ణాహుతి తో పాటు వృషభ గోమాత కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం కలశ ఉద్వాసన, అవభ్రద స్నానం, మహా ఆశీర్వచనం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి దంపతులు, వేద పండితులు బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి , మందిర చైర్మన్ కర్నాటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్ , చలువాది రామారావు, గజ్జల మురళీకృష్ణ,తల్లాడ వెంకటేశ్వర్లు, కందిమల్ల శంకర్, మొరిశెట్టి శ్రీనివాస్, గుండా రమేష్, నరేందర్ రెడ్డి, తల్లాడ ప్రసన్న, దోసపాటి యోగి రామ్ పవన్ కుమార్, పటేల్ నరసింహారెడ్డి, బొమ్మిడి శ్రీనివాస్, రాంబాబు, రేపు సూర్యనారాయణ,ఆలయ అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

మోతె .. ఫిబ్రవరి12 ప్రభాతవార్త.



. మండలం లోని సిరికొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది . శుభ ముహూర్త సమయంలో స్వామివారి కల్యాణాన్ని అర్చకులు నిర్వహించారు . అశేష భక్తజనం స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.స్వామివారి దర్శనానంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దామిడి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నూకల మధుసూదన్ రెడ్డి ,కొండపల్లి వెంకటరెడ్డి, గుణగంటి నాగరాజు, నందిగామ కృష్ణారెడ్డి ,భక్తులు తదితరులు ,పాల్గొన్నారు

# వీర్లపాటి కౌసల్యకు శ్రద్ధాంజలి ఘటించిన యాతాకుల అంజయ్య

నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 12

నకిరేకల్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీర్లపాటి జానయ్య సతిమని యగు వీర్లపాటి కౌసల్య బుధవారం రోజు పరమపదించినందున వారి పార్టీ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన బిఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్య గౌడ్ , తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య నాయకులు సోమయాదగిరి ,దైదసుదాకర్ రాచకొండ వెంకన్న గౌడ్ చిలుకూరి లక్ష్మి నరసయ్య ,ఏర్పుల సైదులు రాచరికపు రామబ్రహ్మాం చారి మరియు భాదిని వెంకటరమణ గారు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి నారు

# యువత ప్రతిభకనబర్చి జిల్లాస్థాయిలో రాణించాలి

### -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

యువత క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయిలో రాణించాలని మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖరరాజు అన్నారు. మిషన్ఎ రివర్తన్ -యువతేజంలో భాగంగా బుధవారం మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్‌స్థాయి కబడ్డీ క్రీడలను పట్టణంలోని క్లియోస్‌స్పోర్ట్స్ అరేనా స్టేడియంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. చెడు అలవాట్లకు బానిసలుగా మారి..సమాజంలో నైతిక విలువలను కోల్పోయి..ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కుంగిపోయి బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు గర్భశోకం మిగులుస్తున్నారన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. డివిజన్ నుండి 11 జట్లు రాగా వీరు జిల్లా నుండి రాష్ట్రస్థాయి జట్లకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. క్రీడా ప్రారంభ పోటీలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు పాల్గొని క్రీడాకారులను తేజపరిచారు. ఈ కార్యక్రమంలో సిఐలు



పి.నాగార్జున, వీరబాబు, జనార్ధన్‌గౌడ్, కమిషనర్ యూసుఫ్, ఎంఈఓ బాలునాయక్, ఎస్ఐలు పిల్లి లోకేష్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, గోపాల్‌రావు,ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, పిడిలు కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, బాల్లి వెంకటరత్నం, శ్రీనివాస్‌రెడ్డి, షహీద్,సైదులు, యడవెల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



మండలంలోని లావుడి తండ గ్రామపంచాయతీలో నా పేరుతో సొంత ఇల్లు కలిగి ఉన్నందున సదరు ఇంటికి యాజమాన్య ధృవీకరణ పత్రం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె బుధవారం మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం బాధిత మహిళ పానుగోతు హుస్సేని మాట్లాడుతూ గ్రామపంచాయతీలో స్థిరాస్థి నమోదుల సమయంలో నా ఇంటి నిర్మాణం గల స్థలాన్ని పొరపాటున ప్రభుత్వ స్థలంగా నమోదు చేశారని, దానిని సవరించి నూతనంగా యాజమాన్య హక్కు పత్రం ఇప్పించాలని గత నెల 16న దరఖాస్తు చేశానన్నారు. 2021లో ఇంటి స్థలానికి ఎలాంటి హద్దులు పేర్కొనకుండా అప్పటి పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని ఆమెకు చూపిస్తే అది చిం చి వేసి నన్ను నానా దుర్భాషలాడి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తానని బెదిరించారని ఆరోపించారు. పై అధికారులు వెంటనే స్పందించి నాకు యాజమాన్య ధ్రువీకరణ పత్రం ఇప్పించడంతోపాటు ఆమెపై చర్యలు తీసుకోవాలన్నారు.

## నేడు స్థానికంపై అఖిలపక్ష సమావేశం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



రాష్ట్ర ఎన్నికల కమీ షన్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల 2 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 13న ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. బుధవారం ఆమె ఈమెలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 11న ఆయా గ్రామపంచాయతీలలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించినందున వాటిపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులుం టే లి ఖితపూర్వకంగా సమావేశంలో తెలియజేయాలన్నారు. వాటిపై ఉన్న తాధికారుల కు నివేదించి వారి ఆదేశానుసారం ప్రకారం వ్యవహ రించనున్నట్లు తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం

*. త్రిపురారం.ప్రభాతవార్త:*

"చదువు పోరాడు" అనే లక్ష్యంతో భారత విద్యార్థి సమాఖ్య (శీసీ) పనిచేస్తుందని సంఘం నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ లు అన్నారు. ఈనెల 19, 20 తేదీలలో సంఘం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా 45వ మహాసభల సందర్భంగా వాటిని విజయవంతం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సన్నాహక సమావేశాల్లో భాగంగా బుధవారం మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో మహాసభల కరపత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ మలికంటి వెంకటేశ్వర్లు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అయినప్పటికీ ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి లేకపోవడంతో విద్యారంగ సమస్యలు పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉపకార వేతనాలు, ఫీ రియంబర్స్మెంట్ రావడం లేదన్నారు. మహాసభలలో విద్యార్థులతో, మేధావులతో చర్చించి నిత్య రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, అంజి,వర్షిత్, నాగ, శివాని, శిరీష,నందిని తదితరులున్నారు.

## అగ్గి తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -మండల వ్యవసాయాధికారి సైదానాయక్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



వరికి సోకే అగ్గి తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ధీరావత్‌సైదానాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను ఆయన సందర్శించి మాట్లాడారు. వాతావరణం అసమతుల్యత వల్ల రాత్రి చలితీవ్రంగా పెరిగి వరి పంటలకు అగ్గి తెగులు, మెడ విరుపు తెగులు వస్తుందని.రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉండడం వల్ల తెగుళ్లు సోకుతున్నాయని, రైతులు యూరియా మోతాదును తగ్గించి నివారణ చర్యల క్రింద ట్రైసైక్లోజేలు 0.6 గ్రా. అజోక్సోబిన్, మ్యాంగోజెప్ మందులను 2.5 గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. కాండం తొలుగు పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్50 ఎస్పీ 1.5 గ్రాములు ఐసొసైక్లోసరం 0.6ఎంఎల్ లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోరైతులు రంగారెడ్డి, చంద్రారెడ్డిలున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ అవిష్కరణ

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శి జిల్లాఫోరం క్యాలెండర్-2025ను ఫోరం జిల్లా సంయుక్త కార్యదర్శి సోమిరెడ్డి గాయత్రి అధ్వర్యంలో అవిష్కరించారు. ఎంపిడిఒ శేషగిరిశర్మ, ఎంపిఒ మాతంగి రమేష్,కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావుతో కలిసి క్యాలెండర్‌ను అవిష్కరించిన అనంతరం అమె ఫోరం జిల్లా ఆర్గనైజర్ పెసర యాదగిరితో కలిసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్నపలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న తమ న్యాయమైన హక్కుల సాధన కొరకు ఫోరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రయంలో పంచాయతీ కార్యదర్శులు కె.మాధవరెడ్డి, పజ్జూరి శ్రీకాంత్, బంటు విజయ్‌కుమార్, బంటు మహేష్, టంగుటూరి శ్రీను, జూనియర్ అసిస్టెంట్లు ఫేరోజ్, పోచయ్య, కార్యాలయ సిబ్బంది నాగేంద్రచారి, వృద్ధి, నారాయణదాసు మణి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## అవగాహనతోనే బర్డ్‌ప్లూను నియంత్రించవచ్చు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



అవగాహతోనే కోళ్లకు సోకుతున్న బర్డ్‌ప్లూను నియంత్రించవచ్చు అని మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గా రమాదేవిఅన్నారు. కోళ్లకు సోకుతున్న బర్డ్‌లో నియంత్రణలో భాగంగా బుధవారం మండలంలోని అవ ంతీపురం,రాయినిపాలెం, సుబ్బారెడ్డిగూడెంగ్రామాల్లోని పౌల్ట్రీ ఫారాలను సందర్శించి బర్డ్‌ప్లూ వైరస్ వ్యాప్తి నియంత్రణపై అవగాహన కల్పించారు. వలస పక్షుల ద్వారా ఈ వైరస్ ప్రభావంవల్ల చనిపోయిన కోళ్లని పూడ్చిపెట్టకుండా బయట పడేయడం వల్ల ఈ వ్యాధి విస్తరిస్తుందన్నారు. ఎక్కువ ఉష్ణోగ్రతలో ఈ వైరస్ జీవించలేదని,100 సెంటిగ్రేడ్ డిగ్రీల ఉడికించిన గుడ్లు, మాంసం తినడం వల్ల ఎలాంటి అనారోగ్యం సోకదన్నారు.

## జె.ఈఈలో కెఎల్ఎన్ ప్రభంజనం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



జె.ఈఈ ఫలితాలలో జాతీయస్థాయిలో కెఎల్ఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. జె.ఈఈ ఫలితాలలో కళాశాల విద్యార్థులు 96శాతం పైగా సాధించి జాతీయస్థాయిలో ప్రతిభ చూపారనిపేర్కొన్నారు. ఈ ఫలితాలలో జి.శ్రీకళ, సర్దీస్, పి.రంగాలు ఎంపిక య్యారన్నారు. వారితో పాటు వివిధ విభాగాల్లో అడ్వాన్స్ సెలక్షన్‌లో 20మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఐఐటి, ఎన్ఐటిలలో సాధించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పిఎల్ఎన్‌రెడ్డి, నరేందరెడ్డి, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు సదుపాయాలు కల్పించాలి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్ అన్నారు.మిర్యాలగూడలోని రైల్వే స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీబీనగర్ గుంటూరు రైల్వే మార్గంలో రెండో లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను కోరారు. రైల్వేస్టేషన్‌లో నిర్మాణం జరుగుతున్న ప్లాట్‌ఫారమ్ పనులు, బుకింగ్ కౌంటర్‌ను, పార్సిల్ వాహనాలసౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణ, సీనియర్ డిసిఎం ప్రదీప్, డిఓఎం దినేష్‌కుమార్,స్టేషన్ సూపరింటెండెంట్ తారకేశ్వర్, కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ సతీష్‌లున్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

*.మాడుగులపల్లి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.*



మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన చల్లా రంగారెడ్డి బుధవారం ఉదయం మృతి చెందగ, స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూర్ జైవీర్ రెడ్డి వారి కుమారుడు చల్లా గౌతంరెడ్డి ని,కుటుంబ సభ్యులను పరా మర్శించారు, కార్యక్రమం లో ఆయన వెంట శేఖర్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు గనిపల్లి మోహన్,డివిఆర్,భిక్షం రెడ్డి,సాయిలు,శ్రీనివాస్ గౌడ్,యాదగిరిరెడ్డి,సైదులు గౌడ్, చంద్రారెడ్డి,సతీష్ రెడ్డి,తదితరులున్నారు.

# వైభవంగా మాఘ పూర్ణిమ అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో, శ్రీకోదండ రామాయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం మాఘ పూర్ణిమ సందర్భంగా హోమములు, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, దైవ నామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాక భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభ ట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యు లు, నల్లా



న్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజివెంకట నారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, మారేపల్లి పవన్‌కుమా సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా పాస్టర్స్ కమిటీ సమావేశం విజయవంతం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణములోని సీయోను షాలే ము ప్రార్థన మందిరములో సూ ర్యాపేట జిల్లా పాస్టర్స్ కమిటీ సమావేశం నియోజక వర్గ అధ్యక్షులు పాస్టర్ శామ్యూల్ గుండు ఆధ్వర్యము లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం లో 150 మంది పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సూర్యాపేట జిల్లా పాస్ట ర్స్ ఫెలోషిప్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ను యెహోషా పాతూ ను తో పాటు హుజూర్ నగర్ నియోజక వర్గ క్రిష్టియన్ పాస్టర్స్ కమిటీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నందిపాటి శ్రీనుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎ న్నుకోబడిన వారికి జిల్లా పాస్ట ర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్, గౌరవ సలహా దారులు కాసర్ల శ్రావణ్ కుమా ర్, జనరల్ సెక్రెటరీ సైమన్, ట్రెజర ర్



శామ్యూల్ కిరణ్ చేతుల మీ దుగా నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల గోవ ర్ధన్ మాట్లాడుతూ క్రైస్తవులు దైవ సేవ, సమాజ సేవ చేస్తూ అందరి కీ ఆదర్శంగా జీవించాలని బోధిం చారు. ఈ కార్యక్రమంలో బిషప్ సుదర్శన్ ఆదా ము, సంద్ర పంగు ప్రసాద్, నతనీయేలు నాయ క్, పౌల్ రాజు శామ్యూల్ రాంబాబు రూబేను, ఇశాకు, సాల్మన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలకు రూ 12 వేల సౌండ్ సిస్టం బహుకరణ

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు పట్టణానికి చెందిన కీర్తిశేషులు శ్రీమతి కొత్త శోభా రాణి వారి జ్ఞాపకార్థం కుమా రుడు కొత్త సిద్ధార్థ, కోడలు మల్లి కలు రూ 12 వేలు విలువైన సౌం డ్ సిస్టంను బుధవారం పాఠ శాల నోడల్ ఆఫీసర్ శ్రీ బీరెల్లి, శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద కి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు పిడి జనార్దన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నేడు అఖిలపక్ష సమావేశం

నేరేడుచర్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

త్వరలో నిర్వహించే ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల ప్రచురణ పై చర్చించడానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13న ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశంనిర్వహిస్తున్నట్లు జిల్లా సహాయఎన్నికల అధికారి ఎండిఓ సోమ సుందర్ రెడ్డి బుధవారం తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు కార్యదర్శులుపాల్గొనాలని కోరారు. పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు సూచనల నుఈ నెల 14 వరకు తెలపాలని, ఈనెల 15న పోలింగ్ స్టేషన్లతుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

త్వరలో జరిగే పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన నరేందర్ రెడ్డి ని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి పేర్కొన్నారు .

# యువజన నాయకుడు గంజి శివకు బీసీ సంఘం నాయకుల పరామర్శ

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి చంద్రమౌళి కుమారుడు గంజి శివ పై రెండు రోజుల క్రితం కొంత మంది దాడిలో గాయపడిన గంజి శివ ను పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న ఇంటికి వెళ్లి జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ కమిటీ ఆత్మీయ బంధువులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయ కులు, ఆత్మీయ బంధువులు మాట్లాడుతూ గంజి శివ పై చేసిన దాడిని తీవ్రంగా ఖండి స్తున్నాం అన్నారు. సమాజంలో ఎదుగుతున్న ఒక బీసీ నాయ కుడిపై దాడి చేయడం సహించ లేని విషయ మన్నారు. భవిష్య త్తులో ఇటువంటి సంఘటనలు జరిగితే బీసీ వర్గాలు అందరూ ఐకమత్యంతో ఎదుర్కొంటామని, దాడులు చేసే వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం నియో జక వర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, మండల అధ్య క్షులు గడ్డం అంజి యాదవ్, ఉపా ధ్యక్షులు చేపూరు నరసింహా చారి, గౌరవ అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వర రావు, దీకొండ వెంక టేశ్వర్లు, రవికుమార్, ముసిని రామయ్య, ముసిని సాంబయ్య, శెట్టి శ్రీనివాస్, ఉదా రి బద్రి, బొళ్ళ వెంకటేశ్వర్లు, మామిడి సోమయ్య, మోదాల నాగేశ్వరరావు, మోదాల వెంకటే శ్వర్లు, గుంటి యాదగిరి, కర్నే కృష్ణ, బోడ వెంకటేశ్వర్లు, నర్సింగ్ సత్యనారాయణ, వేముల వెంక టేశ్వర్లు, దీకొండ లక్ష్మీనారాయ ణ, అనీఫ్, వెంకటాచారి, ఆకారా పు నరసింహాచారి, ఒరు గంటి మధు, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ప్రేమ పేరుతో యువతిని వేధించిన యువకుడు రిమాండ్

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ప్రేమ పేరుతో ఒక యువతిని వేధించి ఆమెపై పెట్రోల్ చల్లి హత్యాయత్నానికి పాల్పడిన యువకుడి విషయం మీడియాలో సంచలనంగా మారడంతో ఆ యువకుడిని మంగళవారం పోలీసులు అరెస్ట్ చేయగా ఈ విషయంలో బుధవారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ జి.ముత్తయ్య కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మోటమర్రి గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్‌కుమార్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన యువతి (23) కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తుండటంతో తట్టుకోలేక హుజూర్‌నగర్‌లో ఉన్న తన మేనమామ ఇంటికి వచ్చిందని అదేవిధంగా కోదాడ రోడ్డులో ఉన్న దీవెన్ ఏఐ ఆఫీస్‌లో అసిస్టెంట్‌గా ఉద్యోగం చేసు ుందన్నారు. యువతి హుజూర్‌నగర్‌లో ఉన్న విషయం తెలుసుకొని సోమవారం హుజూర్‌నగర్‌కు వచ్చిన ప్రమోద్‌కుమార్ మధ్యాహ్న ం 2.30ని.ల సమయంలో బాధిత యువతికి ఫోన్ చేసి మాట్లాడి వెళతానని బ్రతిమాలగా బయటకు వచ్చినట్లు తెలిపారు. అదే సమయంలో యువతితో తిరిగి ప్రేమ విషయం పేర్కొని తనను ఎందుకు ప్రేమించడం లేదని ఆమెతో గొడవపడి కోపంతో తన వెంటతెచ్చుకున్న వాటర్ బాటిల్‌లోని పెట్రోల్‌ను యువతిపై పోసి చంపటానికి ప్రయత్నించినట్లు యువతి తమకు ఫిర్యాదు చేయగానే కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేయడంతోపాటు అతని వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, పెట్రోల్ బాటిల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐలు బలరాంరెడ్డి, సురేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ 286వ జయంతి నిర్వహణ

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 15న నిర్వహించే శ్రీశ్రీశ్రీసంత్ సేవాలాల్ 286వ జయంతి నిర్వహణ కోసం కన్వీనర్, కోకన్వీనర్‌లను బుధవారంనిర్వహించిన నియోజకవర్గ గిరిజన నాయకుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా మఠంపల్లి మండలం చెన్నాయిపాలెంకు చెందిన బాణోతు తు లసీరాం నాయక్, కోకన్వీనర్‌గా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన తేజావత్ సైదులు నాయక్‌లను ఈ సందర్భంగా నాయకులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య మంజునాయక్ మాట్లాడుతూ 15న అధికారికంగా నిర్వహించే సంత్ శ్రీసేవాలాల్ భోగ్ బండారో కార్యక్రమానికి పెద్ద ఎత్తున గిరిజనులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, పాలకీడు, మేళ్లచెరువు, చింతలపాలెం తహసిల్దార్లు నాగార్జునరెడ్డి, లావూరి మంగ, బండ క విత, కమలా ాకర్, పి.జ్యోతి, టి.సురేందర్‌రెడ్డిలతోపాటు ఎంపిడివోలు, గిరిజన నా యకులు నవీన్‌నాయక్, భీముడునాయక్, రవినాయక్, రాజునాయక్, నగేష్ రాథోడ్ నాయక్, నరినాయక్, శ్రీనునాయక్, చంద్రమౌళినాయక్, బాలాజీనాయక్, వి టి.నాయక్, పద్మభాయి, లక్ష్మీభాయి, సైదానాయక్, గబ్బునాయక్, ఈశ్వర్‌నాయక్, రాజేష్‌నాయక్, వెంకట్‌నాయక్, సౌమ్యానాయక్, నగేష్‌నాయక్, గోవిందనాయక్, క ృష్ణనాయక్, రాములు నాయక్, సై తదితరులు పాల్గొన్నారు.




# ఎండిన పంట పొలాలను పరిశీలించిన రైతు జేఏసీ

*రాజపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

తన గోడను గోడును కష్టాలను వినాలని కోరుతూ రాజపేట మండల రైతు జేఏసీ బృందాన్ని బుధవారం పాముకుంట రెవెన్యూ పరిధిలోని కాకర్ల వెంకటమ్మ ఆహ్వానించి రోధిస్తూ పరిస్థితులను వివరించింది. ఎండిన పంట పొలాలను బుధవారం పరిశీలించిన రాజపేట మండల రైతు జేఏసీ బృందం వెంకటమ్మ కష్టాన్ని రాజపేట మండల రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ పూర్తి వివరాలు సేకరించారు. 178 నుండి 79 సర్వేనెంబర్ లోని నాలుగు ఎకరాల విస్తీర్ణం వ్యవసాయ భూమిలో మూడున్నర ఎకరాలు తరిపొలం పారుతుండగా, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎకరం భూమి మాత్రమే సాగు చేసినట్లు చెప్పారు. బోరు ఎండిపోగా మరో 600 ఫీట్లు బోరు వేయగా లక్ష రూపాయలు ఖర్చు అయిందని, ఈ కరువు కాలంలో రెండు లక్షల రూపాయలు పెట్టుబడి కాగా పొలం ఎండిపోయింది అన్నారు. కాల్వల ద్వారా సాగునీరే పరిష్కారమని ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత హామీ ఇచ్చిన ప్రభుత్వ బీర్ల ఐలయ్య పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే కాళేశ్వరం 15 ప్రాజెక్టు ద్వారా సాగునీరు రాజపేట మండలానికి అందివ్వాలని ఎర్రగోకుల జస్వంత్ అన్నారు. రాజపేట మండలానికి కాలువల ద్వారా సాగునీరు రాక గొలుసు కట్టు



చెరువులు నిండక భూగర్భ జలాలు అడుగంటి పోవడం, సేద్యం తక్కువ కావడం కష్టపడి సేద్యం చేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ఆలేరు ఎమ్మెల్యే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జేఏసీ రైతులు కాకల రామచంద్రం, నాగపురి పుల్లయ్య, చిగుళ్ల బీరయ్య సోమలింగం, సంధిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కండ్లముందే ఎండిపోతున్న పంటలను చూసి రోధిస్తున్న రైతు కుటుంబాన్ని వారు ఓదార్చారు.

# ఘనంగా మినీ యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర



*రాజాపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

రాజాపేట మండలం చల్లూరు గ్రామ శివారులోని యాదాద్రి చల్లూరు మినీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు చల్లూరు సమీప ఇబ్రహీంపురం, గౌరాయపల్లి, కాల్వపల్లి, రఘునాథపురం, దత్తాయపల్లి గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం స్థానిక శివాలయం వద్ద బోనాలకు ప్రత్యేక పూజలు చేసి పసుపు కుంకుమతో ఊరేగింపుగా శివసత్తుల శిగాలతో డప్పు చప్పుల మధ్య సమ్మక్క సారలమ్మ గద్దె వద్దకు బయలుదేరారు. బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. గద్దెలను శుద్ధిచేసి పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించగా పూజారులు ఉచింతల భూపాల్, ఉచింతల ఉపేందర్ లు అమ్మవార్లకు పూజలు చేశారు. భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. అధిక సంఖ్యలో చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తాగునీటి వసతి, పార్కింగ్ ఏర్పాటు గుడారాలు ఇతర వసతులు కల్పించినట్లు వివరించారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బుధవారం సార్లమ్మ పండుగ గురువారం సమ్మక్క పండుగ శుక్రవారం మొక్కులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు, భీమగాని బాలనరసయ్య, గణపురం శ్రీకాంత్, బింగి కరుణాకర్, మునిగడప కనకయ్య, బడే ఎల్లయ్య, గణపురం మార్కండేయులు, గునుగుల గోవర్ధన్, దిడిగ రమేష్, మాటూరి శ్రీనివాసులు, ఆర్కాల జనార్దన్ రెడ్డి, ఆర్కాల తిరుపతిరెడ్డి ఇతర నిర్వాహకులు భక్తులు చల్లూరు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మక సారక్క గద్దల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

*తుర్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ నేను అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మండల గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటినుండి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. . కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి తీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల



పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి , నాయకులు ఎలుగల రాజయ్య, కొమ్మిరి శెట్టి నర్సింలు, శుంకరి సెట్టయ్య, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ ,రాజారాం నాయక్, దేవరుప్పల ఐలయ్య, రామ గొని వెంకటేష్, సోమోల వెంకటేష్, బాలు యాదవ్, ఎరుకల వెంకటేష్ గౌడ్ ,నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

*ఆలేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సరోతం రెడ్డి గెలవడం ఖాయమని మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఎన్నికల జిల్లా ప్రబారి ఓ శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆలేరు కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ఎమ్మెల్సీ సన్నహాక సమావేశం లో వారు పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నిరుద్యోగ , మహిళ,మధ్య తరగతి నిరుపేద కుటుంబాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని ఆవేదన వ్యక్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ దాసరి మల్లేశం రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉట్కూరి అశోక్ గౌడ్, చంద మహేందర్ గుప్తా, అసెంబ్లీ కన్వీనర్ చిరిగా శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర ,స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ , తునికి దశరథ,కార్యదర్శి అచ్చయ్య, మండల ఎన్నికల ప్రబారి సుంకరి సృజన్ నియోజకవర్గంలోని మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ గుండ్లపల్లి మహేశ్వరి శ్రీధర్ రెడ్డి కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్ అంకిరెడ్డి శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్ మహిళా మోర్చా మండల అధ్యక్షులు అర్చన అమరేందర్ నాయకులు మహేష్ బైరి మహేందర్ పూల హనుమంతు కిషన్ వెంకటేష పాల్గొన్నారు.



# విద్యుత్ ఏఈగా సుదర్శన్

*మోటకొండూర్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



మండల విద్యుత్ ఏఈ సుదర్శన్ బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు మోటకొండూర్ సెక్షన్ విదు ్యత్ ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ లైన్మెన్ సత్తయ్య, కృష్ణారెడ్డి, బాలరాజు, సత్తయ్య, ఏ ఎల్ ఎం రమేష్, శ్రీధర్, మహేష్, నరేష్, నరసింహులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం

*తుర్కపల్లి ,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలంవెంకటాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామీ వారి ఆలయ ప్రాంగణంలో బుధవారం (పౌర్ణమి) సందర్భంగా హరే రామ హరే కృష్ణ భక్తబృందం ఆధ్వర్యంలో పూణే నుండి వచ్చిన పండిత్ చిలివేరు లక్ష్మి చక్రపాణి దంపతులు వారి కుటుంబ సమేతంగా 6వ శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ఉదయం గణపతి పూజ,పుణ్యహవచనం నవగ్రహ పూజ, లక్ష్మీ నరసింహ స్వామి పూజ నిర్వహించి తర్వాత శ్రీమద్ భగవద్గీత లోని 18 అధ్యాయాలలోని ప్రతి శ్లోకానికి ఓం నమో భగవతే వాసుదేవాయ స్వాహా అని మంత్రాన్ని పఠిస్తూ జ్ఞాన మహా యజ్ఞాన్ని నిర్వహించి పూర్ణాహుతితో ముగించారు. హరే రామ హరే కృష్ణ భక్త బృందం వారు చేస్తున్న కార్యక్రమాలను గమనించి, వారికి అన్నదానాలు చేయుటకు అవసరమగు వంట పాత్రలను పండిత్ చిలువేరు చక్రపాణి బహుకరించారు. ఈ కార్యక్రమంలో హరే రామ హరే కృష్ణ భక్తబృందం అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ, కార్యదర్శి బోగ నిర్మల, బృంద సభ్యులు సిద్దు, ఇంద్రా రెడ్డి, బాలరాజు, నాగరాజు, రామచంద్రం, కావ్య, కవిత, భారతమ్మ, ఉమ, మాజీ సర్పంచ్ భోగ ఋషి, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, పురోహితులు చెడదీపు కృష్ణ, విష్ణు, పాండురంగ్న, భక్తులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు బహుకరణ

*ఆలేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఉన్నత పాఠశాలలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మూడు సీసీ కెమెరాలు బహుకరణ చేశారు. ఈ సందర్బంగా విద్యార్థిని విద్యార్థులు కేక్ చేసి సంబరాలు నిర్వహించరు. అనంతరం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనం లో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్ అధ్యర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహింరు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అష్ట ఐశ్వర్యాలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాసించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఎం ఏ ఏజాజ్, మాజి ఎంపీపీ గందమాల అశోక్,గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, మాజి కౌన్సిలర్ చింతపణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి, కాసుల భాస్కర్, పర్శి నరేష్, గాజుల దశరథ, పి ఈ టీ జోసఫ్, పాల్గొన్నారు.



# డార్విన్ అభివృద్ధి సిద్ధాంతం కాలక్రమేన పరిణామం

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి12 :*

ఈరోజు,ఫిబ్రవరి12న ఉదయం 11 గంటలకు డార్విన్ జయంతిని పురస్కరించుకొని కాజీపేట మండలంలోని కడిపికొండ గ్రామంలో సెయింట్ జార్జి హై స్కూల్ (ఇ. మీ) కరస్పాండెంట్ ఆర్.కే బాలకృష్ణ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినట.ఎవంటి రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ రాములు గారు పాల్గొని చార్ల్స్ డార్విన్ అభివృద్ధి సిద్ధాంతం ప్రకారం, జీవులు కాలక్రమేణా పరిణామం చెందుతూ ప్రకృతి వర్ణించుకున్న ప్రత్యేక లక్షణాలను స్వీకరిస్తాయని తెలుపుతూ డార్విన్ "సహజ వర్ణజాతి ఎంపిక" సిద్ధాంతం ప్రకారం, పరిసరాలకు అనుగుణంగా మారిన జీవులు ఎక్కువ అవకాశాలు కల్పించుకుంటాయని జన్యు మార్పులు మరియు వంశపారంపర్య లక్షణాల మార్పుల ద్వారా కొత్త జాతులు ఉద్భవిస్తాయని తెలిపారు.1859లో తన గ్రంథం ఆన్ ద ఒరిజిన్ ఆఫ్ స్పెసిస్ ద్వారా డార్విన్ ఈ సిద్ధాంతాన్ని వివరించాడని తెలియజేస్తూ, డార్విన్ సిద్ధాంతం ఆధారంగా, సమస్త జీవులు ఒకే మూలం నుండి అభివృద్ధి చెందాయని తన ప్రసంగంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరియు పర్యావరణ వేత్త రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ కే. పురుషోత్తం గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం వాటిని కాపాడడం చాలా అవసరం అని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పునర్వినియోగ పరిచ గలిగే పదార్థాలను ఉపయోగించాలని మరియు నీటి వాయు కాలుష్యాన్ని నివారించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని మంచి ఆరోగ్యాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక వేదిక హనుమకొండ మండలాధ్యక్షుడు, వకులాభరణం శ్రీనివాస్ గారు, జ న విజ్ఞాన వేదిక కాజీపేట మండలం అధ్యక్షుడు మరియు సోషల్ జస్టిస్ కన్వీనర్,పాల కుమారస్వామి, ఫిజిక్స్ టీచర్ బి. జయంతి, ఆశ టీచర్ మరియు పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

*వరంగల్ సీపీ వర్ధన్నపేట, ప్రభాత వార్త:*



ఎవరైనా అక్రమంగా ఇసుక రావణాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. వరంగల్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు వరంగల్ కమిషనరేట్ పోలీసులు సన్నద్ధమాయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఇసుక ర్యాంపులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజలు డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు.

# దడ పుట్టిస్తున్న కొత్తరకం రోగం చికెన్ తినాలా వద్దా ?

*(పరకాల ప్రభాత వార్త )*

కోళ్లలో కొత్త రకం దడ పుట్టిస్తున్న, వేలాది సంఖ్యలో పౌల్ట్రీ లలో మృత్యువాత పడుతున్నాయి. ఆ వ్యాధి సోకిన కోడి మాంసం తిన్నట్లయితే మనుషులు కూడా అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరకాల ప్రాంతవాసులు జడుస్తున్నారు. ఇలాంటి తరుణంలో చికెన్ తినాలా వద్ద అనే సంశయం లో మీ ట్టాడుతున్నారు. ఈ మాసంలో సమ్మక్క సారక్క జాతర పురస్కరించుకొని ఆ వనదేవతల కు కోడిని కోయడం, కొబ్బరికాయలు కొట్టడం ఆనవాయితీ. అలాగే మేడారం జాతరకు తరలి వెళ్లేవారు దేవతల చెంత కోడి, కొబ్బరికాయతో మొక్కు సమర్పించడం జరుగుతుంది. ఇప్పటికే కొత్త వైరస్ భయంతో మాస్కులు ధరించి తిరుగుతున్నారు. అలాంటి తరుణంలో కోళ్లకు వచ్చిన కొత్త రకం రోగంతో వేలాది కోళ్లు చనిపోతుండడంతో పౌల్ట్రీ నిర్వాహకులు లక్షల్లో నష్టపోతున్నారు. గతంలో బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్లు మృతి చెందాయి. బర్డ్ ఫ్లూ భయంతో కొందరు కోళ్లను తీసుకోలేదు. దాంతో పౌల్ట్రీ ఫార్మ్ విద్యార్థులు వ్యాధి గ్రస్థ కోళ్లను సజీవంగా దహనం చేశారు. దాంతో పౌల్ట్రీ నిర్వాకులు కొన్నాళ్ళు ఫామ్ నిర్వహణ హ్యాపీ వేశారు. చికెన్ అమ్మకాలపై ఆధారపడ్డ వ్యాపారులు రోడ్డున పడ్డారు. కొందరు తిరిగి వ్యాపారం ప్రారంభించి వారు మెల్ల మెల్లగా నిలదొక్కుకుంటున్న క్రమంలో కొత్త రకం రోగం విస్తరించడం వేలాది గా కోళ్లు చనిపోవడం జరుగుతోంది. అందుకు సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రస్తుతం చాలామంది కి మాంసాహారమే ముద్దు కావడం గమనార్హం. ఈ క్రమంలో బుధవారం సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో అధికంగా కోళ్ల విక్రయాలు జరగడం విశేషం.

# బిజెపిలో చేరిన న్యాయవాదిపార్టీ కండువతో ఆహ్వానించిన గుజ్జల ప్రేమేందర్ రెడ్డి.

*పరకాల, ఫిబ్రవరి 12, (ప్రభాత వార్త )*



పరకాల పట్టణానికి చెందిన న్యాయవాదురాలు వేముల సుధారాణి బుధవారం హనుమకొండలోని వజ్ర గార్డెన్ లో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే పి. డాక్టర్ కాళీ ప్రసాద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. న్యాయవాది సుధారాణికి గుజ్జల పేమేందర్ రెడ్డి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాలలో బిజెపి బలోపేతంగా ఉందని రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతుందని పేర్కొన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు అకుంఠిత దీక్షతో బీజేపీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, మాజీ పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజ భద్రయ్య, నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, ఆకుల రాంబాబు, మెంతుల సురేష్, గాజుల రంజిత్, సంగీత, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

*పరకాల ఫిబ్రవరి 12( ప్రభాత వార్త )*



ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చాలా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రేవూరి ప్రభాకర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ ఎండి అంకుస్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్, మాజీ వార్డు సభ్యుడు రేవూరి ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, రేవూరి సంపత్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు శిక్షణ తరగతులు

*హసన్ పర్తి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త.*



హనుమకొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఏస్సీ కులం నిరుద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తునట్లు అసిస్టెంట్ డైరెక్టర్ పి. అశోక్ కుమార్ తెలిపారు. హనుమకొండ జిల్లాలోని పదవ తరగతి పై స్థాయి చదువుకున్న, నిరుద్యోగులకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ (న్యాక్ )ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, వసతి కల్పించి మూడు నెలలు అనగా 90 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడును. ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ ప్లంబర్ మరియు శానిటేషన్ కన్స్ట్రక్షన్ సూపర్ వైజర్ కోర్సుల్లో ఉండును వయస్సు 18 సంవత్సరాలనుండి 35 సంవత్సరాల వారు అర్హులు ఈ ట్రైనింగ్ హసన్ పర్తి టీ టీ డి సి యందు నిర్వహించబడును ఈ శిక్షణ లో ఉచిత యూనిఫామ్, స్టేషనరి మరియు ఉచిత హాస్టల్వసతి కల్పించబడు ట్రైనింగ్ అయిపోయిన తర్వాత నిర్మాణరంగా ప్రైవేట్ కంపెనీల యందు ప్లేస్మెంట్ కల్పించబడును పూర్తి వివరాలకు పి అశోక్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ 9848827124 డి ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ 9441975438 బి సుదర్శన్ సీనియర్ డెమో 9989470292 నంబర్ లలో సంప్రదించవలెనని ఆయన తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి ఆకుల రాజేందర్

*ప్రభాతవార్త సుబేదారి:*




టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం హైదరాబాదు నాంపల్లిలోని టీఎన్జీవో భవన్ లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జ గదీశ్వర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో హనుమకొండ జిలా అ ధ్యక్షులు ఆకుల రాజేందర్ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన పి ఆర్ సి, పెండింగ్ డీఏలు వెంటనే ఇచ్చేలా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కేంద్ర సంఘాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టిలో పెట్టిన విధంగా రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వాన్ని కోరాలని పేర్కొన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బిల్లులన్నీ ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఉద్యోగులకు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కేంద్ర సంఘాన్ని కోరారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటలి

*పరకాల ఫిబ్రవరి 12( ప్రభాత వార్త )*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి కట్టుగా కృషి చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం పరకాల పట్టణంలోని మహాదేవ గార్డెన్ లో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, గెలుపు లక్ష్యంగా అందరం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన పూర్తి చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్నీ ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలనీ,అలాగే కులగణనపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అని అన్నారు.రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే.. కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు,

# సర్కార్ బడిలో.సార్ బిడ్డ.

## - మనం ఆచరించినవే...ఇతరులకు చెప్పాలి....

### తెలుగు పండిట్ నర్సింగ్ నరేష్

*గరిడేపల్లి,పిబ్రవరి 12 ప్రభాతవార్త :*

పంతులు బిడ్డ..... ప్రభుత్వ పాఠశాలలో చదువుతుంది..... ఇదేమిటి పంతుల బిడ్డ ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఏమిటి అనుకుంటున్నారా...! ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తు, ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తు తమ పిల్లలను మాత్రం మార్కెట్లో పేరొందిన కార్పోరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో చదివిస్తున్న ఈరోజుల్లో..... తాను ఆచరిస్తేనే.....ఇతరులకు చెప్పాలి...అన్న ఆలోచనలతో నిండిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన కూతురుని చిన్నతనంలో తాను చదివిన సర్కారు బడిలోనే నేడు చదివిస్తు అందరికి ఆదర్శంగా నిలిచాడు...తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంతవాడిని అయ్యాయని, సర్కారు బడిలో చదివి.. సర్కారులో కొలువు సాధించిన విషయాన్ని మననం చేసుకుంటు మరిచిపోకుండా తన కూతురుని కూడా సర్కారు బడిలోనే చదివిస్తు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు...ప్రస్తుత ఆధునిక సాంకేతిక విజ్ఞానం పెరిగిన ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులు అందరు పేరొందిన కార్పోరేట్ పాఠశాలలో చదివిస్తు గొప్పగా తన పిల్లలు చదువుతున్న ప్రవైటు విద్యాసంస్థలు, కళాశాలపై మాట్లాడటం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం....సర్కార్ బడిలో పిల్లలను చేర్పించమని గ్రామాల్లో ప్రచారం చేసే ఉపాధ్యాయులు తన పిల్లలను మాత్రం ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తారనే విషయం అందరికి తెలిసిందే...కాని గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన నర్సింగ్ నరేష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాలకీడు మండలంలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆయన కూతురు నర్సింగ్ నేహను తాను చదివిన కీతవారిగూడెం ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నారు. ప్రస్తుతం నేహ ఆరవతరగతి చదవుతుంది. కీతవారిగూడెం పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో



పాలకీడులో పనిచేస్తున్న నరేష్ కూతురు కీతవారిగూడెం పాఠశాలలో చదువుతున్న విషయాన్ని గమనించి ఉపాధ్యాయులంతా ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు నర్సింగ్ నరేష్ మాట్లాడుతు ఏదైన విషయాన్ని ఇతరులకు చెప్పే ముందు తాను పాటించాలని ఆయన సూచించారు. తాను ఇదే పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించానని ఆయన తెలిపారు. తాను ఉద్యోగం సాధించేందుకు ఎంత కష్టపడినా...తాను పొందిన విజ్ఞానానికి మూలాలు ఈ పాఠశాలలోనే ఉన్నాయన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తన కూతురుని తాను చదివిన పాఠశాలలోనే చదివిస్తున్నాని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ పొందడమే కాకుండ, ఎంతో నైపుణ్యం కలిగివుంటారని, అది గుర్తించి తల్లిదండ్రులు అందరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని, ఉపాధ్యాయులందరు కూడా ఈదిశగా ముందుకెళ్లాలని ఆయన కోరారు. కాంప్లెక్స్ సమావేశానికి వచ్చిన ఉపాధ్యాయులంతా అందరికి ఆదర్శంగా నిలిచిన నర్సింగ్ నరేష్‌ను అభినందించడమే కాక ఉపాధ్యాయులంతా తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఆదర్శంగా నిలవాలని చెప్పటం విశేషం. కార్యక్రమంలో మాజి మండల విద్యాధికారి సువర్ణ,తెలుగు రీసోర్స్ పర్సన్ నాగేశ్వరరావుతో పాటు పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాలకు చెందిన తెలుగు బోధించే ఉపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్థానికంపై అఖిలపక్ష సమావేశం.

*మాడుగులపల్లి ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*

రాష్ట్ర ఎన్నికల కమీ షన్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల 2 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 13న ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహి ంచనున్నట్లు ఎంపీడీవో తిరుమల స్వామి తెలిపారు. బుధవారం అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఆయా గ్రామపంచాయతీలలో మూసాయిదా



పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించి వాటిపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులుం టే లిఖితపూర్వకంగా సమావేశంలో తెలియజేయాలన్నారు. వాటిపై ఉన్నతాధికారుల కు నివేదించి వారి ఆదేశానుసారం ప్రకారం వ్యవహరించనున్నట్లు తెలిపారు.

## పొనుగోడు లో ఘనంగా వేణుగోపాల స్వామి కళ్యాణం

*గరిడేపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :*

మండలంలోని పొనుగోడు గ్రామంలో బుధవారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే వేణుగోపాల స్వామి కళ్యాణం ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా వేకువజాము నుంచి వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా దేవాలయంలో రెండు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ప్రత్యేక పూజలు అర్చనలు హోమాలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ కొంకపాక మృతన్య శాస్త్రి,ఆలయ అర్చకులు నరసింహ ఆచార్యులు, కృష్ణవంశీ దేవాదాయ శాఖ అధికారులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు నాయకుల ముందస్తు అరెస్టు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల కు చెందిన మున్నూరు కాపు నాయకులను బుధవారం నేరేడుచర్ల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఇటీవల తెలంగాణలో జరిగిన కుల గణన లలో మున్నూరు కాపుల జనాభాను తక్కువ చేసి చూపించధాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడించే కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రక్రియలో భాగంగా జిల్లా మున్నూరు కాపు నాయకులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బాల వెంకటేశ్వర్లు, కాలం నాగయ్య, అంబటి నాగేశ్వరరావు, వ్నెన్న సురేష్ లను అరెస్టు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులు కొత్త కాదని, అరెస్టులతో ఉద్యమాలను అణగదొక్కాలని చూస్తే ఇంతకు రెట్టింపుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. జనాభా లెక్కల ప్రక్రియను ప్రజల ముందు ఉంచాలని సిఎస్ శాంతకుమారికి కుల గణన లెక్క ఇవ్వడం సరికాదని తక్షణమే బయటపెట్టి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

## ఎం జి యు అడిషనల్ కంట్రోలర్ గా ఎం రామచందర్ గౌడ్

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో అసిస్టెంట్ కంట్రోలర్ గా డా ఎం రామచందర్ గౌడ్, మరియు కాంపిటీటివ్ ఎగ్జామ్ కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్ గా సోషల్ వర్క్ విభాగ అధిపతి, డా ఎస్ శ్రవణ్ కుమార్ లను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి



ఉత్తర్వులు జారీ చేశారు.వీరు ఒక ఏడాది పాటు ఆ స్థానాల్లో సేవలు అందించనున్నారు.విద్యార్థులకు మంచి సేవలు అందించి తమ పదవులకు వన్నె తేవాలని అన్నారు.తమ సహ అధ్యాపకుల నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.




## డ్రైనేజి, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల బృందావనం కాలనీలో తాగునీటి సమస్య, డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు బుధవారం తహశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డిలకు వేర్వురుగా వినతిపత్రాలను అందజేశారు. గత 25 సం.రాల క్రితం తమకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించిందని, ప్రస్తుతం తాము ఇండ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్నామన్నారు. కావున తమకు మౌళిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యాదయ్య, నరేస్, గణేష్, శ్రీను, యశ్వంత్, రాజు, నారాయణ, హామీనాబేగం, నవీన్, మారయ్య, రజిని, వెంకటేశం, యాదమ్మ, లింగస్వామి, శ్రీహరి, జయమ్మ తదితరులున్నారు.

## అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ కాసంకు స్టార్ ఉత్తమ అవార్డు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కాసం లింగయ్య రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు స్టార్ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా మెడికల్ ఆస్పత్రిలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 108 జిల్లా



ప్రొగ్రాం మేనేజర్ నజీరోద్దిన్ ఈఎంఈ మహేష్‌లు స్టార్ ఉత్తమ అవార్డును అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ పైలెట్ వెంకటేష్, అభిలాష్, ఈఎంటి విశ్వం తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షునిగా రాజు గౌడ్ నియామకం

*తుర్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాత వార్త*

తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పాముల రాజు గౌడ్ ని యమించారు. బుధవారం ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధానావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బొల్లారం జగదీష్, కోరెళ్ళ బాలకృష్ణ ,బండారి శ్రీను, సోమల వీరయ్య, కోట శ్రవణ్, కోట ఉప్పలయ్య, కసిర బోయిన గోపాల్, పాల్గొన్నారు



# సైబర్ నేరాలు మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు.


*నాగారం ఫిబ్రవరి 12 ప్రభాత వార్త*



సైబర్ నేరాలు మాదకద్రవ్యాల రోడ్డు ప్రమాదాల నియంత్రణపై బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో పోలీస్ కళాజాత బృందం చే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగారం ఎస్ఐ ఐలయ్య మాట్లాడుతూ యువకులు విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సైబర్ నేరగాళ్ళ ప్రలోభాలకు లోనై మోసపోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు అనేక పద్ధతుల్లో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు జాగ్రత్త వహించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు వ్యక్తిగత వివరాలు అడిగితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ కమల్ రాము పోలీస్ కళాజాత బృందం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణోత్సవంలో పాల్గొన్న వేముల పుష్ప

*నార్కట్పల్లి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



మండలంలోని గోముఖ పర్వతంపై వేంచేసిఉన్న గోపలాయిపల్లి శ్రీశ్రీవారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి పుష్పక్క ,నార్కెట్పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ,సట్టు సత్తయ్య ,వేముల నరసింహ, మిట్ట శేఖర్ రెడ్డి ,తెలుసూరి నరసింహ ,దూదిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పట్టణ ప్రజల ఇక్కట్లు పట్టవా..

## రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్

*నార్కట్పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

పట్టణంలో ప్రజల ఇక్కట్లు పాలకులకు పట్టవా ....నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో గత ప్రభుత్వం చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు గత 14 నెలలుగా చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని, అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ నాయకులు చిరుమర్తి యాదయ్య పేర్కొన్నారు.బుధవారం మండల అ ఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎందరో వాహనదారులు ప్రమాదాలకు గురై కాళ్ల చేతులు విరిగిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.మరో వైపు బస్సు డిపో వద్ద ఇరుకు రోడ్డుపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాహనాలు వెళ్లే సమయంలో వచ్చే దుమ్ముతో ఎంతోమంది స్థానిక ప్రజలు,వ్యాపారులు శ్వాసకోశ వ్యాధికి గురవుతున్నారని తెలిపారు. వెంటనే విస్తరణ పనులు చేపట్టకుంటే అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈనెల 14న స్థానిక మునుగోడు రోడ్డు నుంచి అమ్మనబోలు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి బయన్న, వెంపటి శ్రీనివాస్, మేడబోయిన శ్రీనివాస్, లింగాల యాదయ్య, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, గూడూరు అంజిరెడ్డి, మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్, బొల్లెద్దు రామలింగం, పుల్లెంల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదును పరిశీలించిన ఏవో

*ఆలేరు ,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పంటల నమోదు ను ఏవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో జింక్ కాండం తొలిచూ పురుగు వృద్ధితిని గమనించడం జరిగిందని అన్నారు. వీటి నివారణకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించడానికి దీపపు ఎర్రను , సోలార్ దీపపు ఎరా లేదా లింగ కర్షక బట్టలను అమర్చుకొని రెక్కల పురుగులపై నిఘ పెంచాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ షేక్ షకీరా, శివకుమార్ ,రైతులు పాల్గొన్నారు

# రోగుల పట్ల నర్సింగ్ విద్యార్థుల బాధ్యత కీలకం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

*బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*



రోగుల పట్ల నర్సింగ్ విద్యార్థుల బాధ్యత కీలకమని, కరుణతో సేవలందించాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. విద్యార్థుల విద్యా ప్రయాణంలో అత్యంత ముఖ్యమైన క్యాండిల్ లైట్ ఉత్సవాన్ని 2024 బీఎస్సీ నర్సింగ్ (ఆనర్స్) విద్యార్థులతో బుధవారం ఎయిమ్స్ లో నిర్వహించారు. లేడీ ఆఫ్ ది ల్యాంప్ గా పిలిచే ఫ్లోరెన్స్ నైటింగేల్ కు నివాళి అర్పిస్తూ, ఆమె సేవలను ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులకు స్ఫురణకు తీసుకువస్తారు. నర్సింగ్ విద్యార్థులు తమ వృత్తిపరమైన ప్రయాణంలో తొలి మజిలీగా దీన్ని పరిగణిస్తారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లత నర్సింగ్ విద్యార్థులతో నిబద్ధతతో తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు. విభిన్న ఆరోగ్యకరమైన పరిస్థితులలో నర్సింగ్ వృత్తిని సమర్థంగా నిర్వహించడంలో నైపుణ్యం ఆవశ్యకతను స్టాండింగ్ అకడమిక్ కౌన్సిల్ చైర్మన్ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ వసంత కామత్ వివరించారు. సమర్థులైన నర్సులుగా రాణించాలంటే క్లినికల్ పరిజ్ఞానం, సాంకేతిక పరమైన అంశాలపై పట్టు సాధించవలసిన ఆవశ్యకతను స్టాండింగ్ సెలక్షన్ కమిటీ చైర్మన్ గౌరవ అతిథి డాక్టర్ సుబ్బయ్య షణ్ముగం వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎయిమ్స్ బీబీనగర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ జార్జ్ ఎ.డిసౌజా మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులకు ఉండాల్సిన ఆరు ముఖ్యమైన గుణాలను పేర్కొన్నారు. నర్సింగ్ వృత్తిలో వున్న వారంతా సంరక్షణ, కరుణ, సామర్థం, కమ్యూనికేషన్, ధైర్యం, నిబద్ధత కలిగి వుండాలని తెలిపారు. నర్సింగ్ లో వృత్తిపరమైన నైపుణ్యం సాధించడానికి ఈ లక్షణాలు తప్పక పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 2024 బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ (ఆనర్స్) చదువుతున్న 56 మంది విద్యార్థినులు , రాహుల్ నారంగ్, అభిషేక్ అరోరా, శ్యామల, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణీ.

*తిరుమలగిరి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ కేంద్రంలోని మల్లీశ్వరి థియేటర్ వెనక సైడు నివసిస్తున్న వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ కార్యదర్శి లయన్ కృష్ణమాచారి 75వ జన్మదినం సందర్భంగా ఆదర్శనగర్ నాలుగవ వార్డు నందు నిరుపేద కుటుంబం సుజాతకు 25 కేజీల రైస్ బ్యాగ్ అందివ్వడం జరిగినది వారికి ఇల్లు లేక మామూలుగా డేరా వేసుకుని జీవితం గడుపుతున్నారు కాబట్టి వారికి పరిసర ప్రాంతంలోని ప్రజలు ఎవరైనా సహాయం అందించాలని లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రామచంద్రన్ గౌడ్ కోరారు ఇలాంటి నిరుపేదలకు సాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశ్ కార్యదర్శి గణేష్ ట్రెజరర్ డాక్టర్ రమేష్ మరియు డాక్టర్ సుందర్ డాక్టర్ గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కాలువను సందర్శించిన ప్రభుత్వ విప్

*తుర్కపల్లి ,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలానికి గోదావరి జిల్లాలు అందించాలని తుర్కపల్లి మండలం గోపాల్ పూర్ గ్రామం నుండి బొమ్మలరామారం మండలం తిమ్మాపూర్ మజా ఉన్నటువంటి కెనాల్ ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలపురం నుండి తుర్కపల్లి మండలానికి కెనాల్ ద్వారా నీళ్లు వచ్చే మార్గం ఉంది కానీ బొమ్మలరామారం మండలానికి నీరు వెళ్లే మార్గం ఉన్న అక్కడ కొన్ని సమస్యలు ఉన్నాయని వాటికి మరమ్మత్తులు చేస్తే నీరు ప్రవహించడం జరుగుతుందని కాలువను సందర్శించినట్లు తెలిపారు .అక్కడ ఉన్న గేట్లు చిన్నగా ఉండడం వలన ఎక్కువ ప్రవాహం లేదని బొమ్మలరామారం మండల రైతులు తెలపగా వారి కోరిక మేరకు వెంటనే కాలువను సందర్శించి మరమ్మత్తులు చేయించి మరికొద్ది రోజుల్లో బొమ్మలరామారం మండలానికి నీరు అందిస్తామని అన్నారు. తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మాపురం, మాదాపురం, గోపాలపురం తో పాటు బొమ్మలరామారం మండలం చీకటిమామిడి, తిమ్మాపురం, ప్యారారం, సోలిపేట, కాజీపేట, మేడిపల్లి, పకీరు కూడా గ్రామాలకు మరికొద్ది రోజుల్లో సాగునీరు అందిస్తామని అన్నారు. ప్రతి చెరువు నింపి రైతు కాళ్లు కడుగుతామని అన్నారు

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన్ రవీందర్

*రాజాపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలోని బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పుట్టగూడెం గ్రామానికి చెందిన మూడవత్ రవీందర్ పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, వెంకటేష్, శ్రీకాంత్, కార్తీక్, నరేష్, వినోద్, శ్రీనివాస్, ప్రవీణ్, తరుణ్, రామ్ కుమార్ లింగ పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*ఆలేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన వడ్డేపల్లి ఆగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బిజెపి జిల్లా కార్యదర్శి జలపు సురేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి పరామర్శించి 5000/రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వడ్డే పెల్లి కిషన్ జిల్లా నాయకులు మాజీ పాల సెంటర్ చైర్మన్ జూకంటి రవి జిల్లా నాయకులు పిన్నింటి భాస్కర్ రెడ్డి గారు గ్రామ ఉపాధ్యక్షులు ముదిగొండ సత్యనారాయణ సీనియర్ నాయకులు చింతకింది నాగరాజు నీలా అభిలాష గుప్తా పిన్నింటి రవీందర్ రెడ్డి గ్రామ కార్యదర్శి కట్ట అమరేందర్ రెడ్డి నిమ్మాల సారయ్య జాలపు రాజిరెడ్డి నిమ్మల యాదగిరి కొండి ఆకాష్ రెడ్డి యువ మోర్చా నాయకులు చింతకింది భాస్కర్ మాటూరి భరత్ ముదిగొండ రాకేష్ పాల్గొన్నారు

# పాతగుట్టలో వైభవంగా శ్రీచక్రతీర్థ మహోత్సవం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :





పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు అత్యంత వైభవముగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరం పారాయణీకులచే చతుర్వేదపారాయణములు, నిత్య హవనములు, మూలమంత్ర, మూర్తిమంత్ర జపములు నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి మహోత్సవం పాంచరాత్ర ఆగమ రీత్యా అత్యంత వైభవముగా నిర్వహించారు. అనంతరంమధ్యాహ్నం చక్రతీర్థ మహోత్సవము ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహమూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర్ రావు , ఉపకార్యనిర్వహణాధికారి , సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా సాయంకాల నిత్యారాధనల అనంతరము దేవతోద్వాసన, శ్రీపుష్పయాగము, డోలారోహణము వేడుకలను శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయణీకులు, వేదపండితులు నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

# మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.

తిరుమలగిరి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.



జిల్లాలోని నాగారం, జాజిరెడ్డిగూడెం(అర్వపల్లి), తిరుమలగిరి, తుంగతుర్తి మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలను ఈడిఎం గఫార్ ఆకస్మికంగా బుదవారం తనిఖీ చేశారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులో భాగంగా తనిఖీని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా పాలన గ్రామ సభలు రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను కుటుంబ సభ్యుల చేరికలను దరఖాస్తులను స్వీకరించిందని ఇంకా తమ పేర్లను నమోదు చేసుకొని వారు , ప్రస్తుతం రేషన్ కార్డు లేని వారు తమ కుటుంబీకుల పేర్లను నమోదు చేసుకోవడం వంటి మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ దరఖాస్తు చేసుకునేవారు ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకోనివారు మాత్రమే చేసుకోవాలన్నారు. సూచనలను సలహాలను అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే దరఖాస్తుదారుల నుండి మీసేవ వారు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా మీసేవ కేంద్రంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలిగే విధంగా ఉండకూడదని అన్నారు. ప్రజలనుండి ఏ విధమైన ఫిర్యాదు వచ్చిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మీసేవ నిర్వాహకులు సత్యనారాయణ, మల్లికార్జున్, విద్యార్థులకు సైదులు, వెంకన్న,సాయి జ్యోతి పాల్గొన్నారు.

# విజేతలను అభినందించిన ఎస్పి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్థాయి 3వ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నందు 5వ జోనల్ తరపున సూర్యాపేట జిల్లా నుండి పోలీసు క్రీడాకారుల వివిధ ఆటల పోటీల్లో పాల్గొన్నారు. మహిళా విభాగంలో కబడ్డీ, వాలీబాల్ నందు సూర్యాపేట మహిళా జట్లు ద్వితీయ స్థానం లో వెండి పతాకాలు పొందినారు. ఈ సందర్భంగా క్రీడాకారులను బుధవారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీసు సిబ్బందిని అభినందించి శుభాకాంక్షలు తెలిపినారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి అని క్రీడల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో పోలీస్ స్పోట్స్ మీట్ నందు ప్రాతినిధ్యం వహించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, సిబ్బంది ఉన్నారు.

# కళ్యాణోత్సవానికి విచ్చేస్తున్న భక్తుల కోసం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని చెర్వుగట్టు తరువాత అంతటి ఘనమైన బ్రహ్మోత్సవాలు జరిగే గోపలాయిపల్లి హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూల నుండే కాకుండా హైద్రరాబాదు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం బుధవారం ఉదయం నార్కట్‌పల్లి నుండి గోపలాయిపల్లికి వెళ్ళే ఆర్చి నుండి దారి మొత్తాన్ని గ్రామపంచాయితీ సిబ్బంది తెల్లవారామునుండే శుభ్రపరిచారు. వార్షికోత్సవాల ఆసాంతం పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తున్నారు.

# ఎస్పీని అభినందించిన డిజిపి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

జిల్లా ఎస్పీ సంపత్ సింగ్ ను తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్



అభినందించారు. కరీంనగర్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర మూడవ పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో టేబుల్ టెన్నిస్ పోటీలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని బ్రోంజ్ మెడల్ సాధించారు. ఈ క్రమంలో డిజిపి డాక్టర్ జితేందర్ ఎస్పీని అభినందించారు. విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# ఘనంగా స్వామి వారి తిరుకళ్యాణం


## గోవింద నామస్మరణతో పులకించిన భక్త జనం

## అశేషంగా తరలివచ్చిన భక్తులు

## శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త





మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామి వారి తిరుకళ్యాణోత్సవం అంగరంగవైభవంగా వేదమంత్రోచ్ఛరణలమధ్య, మేళతాళాలతో భక్తజనుల గోవిందనామస్మరణలతో నిర్వహించారు. అర్చకులు స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు నిర్వహించారు అనంతరం ఒకొ క్కక్క కళ్యాణ ఘట్టాన్ని వర్ణిస్తూ శాస్త్రోక్తంగా తిరుకళ్యాణ ఉత్సవాన్ని జరిపించారు. అర్చకుల వర్ణన భక్తుల గోవింద నామస్మరణలతో గుట్ట అంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. కళ్యాణోత్సవానికి రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు మరియు ముత్యాల తలంబ్రాలను అందజేశారు. వారి వెంట జిల్లా ప్రముఖులు, ముఖ్యనాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు తరలి రావడంతో ఆలయం జనంతో కిక్కిరిసిపోయింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి రాజేశ్వరీదేవి దంపతులు, అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు ఆలయ అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలోని శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుని కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో కలియతిరిగి ప్రశాంతతను ఆస్వాదిస్తూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందజేస్తామని అన్నారు. స్వామి అమ్మవార్ల కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వరిఢల్లాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన జనరంజకంగా సాగాలని కోరుకున్నానని తెలిపారు. ఆలయ అధికారులు అంబటి నాగిరెడ్డి, జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలలో జిల్లా నలుమూలలనుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా అశేషంగా భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు. కార్యక్రమంలో దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తుల ఉషయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సీని గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కందిమల్ల శశిపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, కిట్టు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్, నాయకులు చెరుకు యాదగిరి, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ దార యాదయ్య, నేతగాని కృష్ణ ,గడుసు శశిధర్ రెడ్డి ,యానాల రామ్ రెడ్డి ,ప్రజ్ఞాపురం సత్యనారాయణ ,దోర్నాల రామచంద్రు, ఇదుకుళ్ళ భిక్షమయ్య, సంపత్, ఐతరాజు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.